



# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన షెడ్యూల్ ఖరారు


భువనగిరి, ప్రభాతవార్త :
యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీలక్ష్మీనరసింహా స్వామి పుణ్యక్షేత్రాన్ని ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని దర్శించుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జాయింట్ కలెక్టర్ వీరారెడ్డిలు సోమవారం స్వయంగా యాదగిరిగుట్ట మండలంలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం యాదాద్రి జిల్లా భువనగిరి

2వ పేజీలో...


# నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 05, నవంబర్ 2024 16 పేజీలు


# రేపటి నుంచి సమగ్ర.. కుటుంబ సర్వే

**ప్రభాతవార్త, నల్లగొండ బ్యూరో : తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్వహించ తలపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సర్వేకు సంబంధించి ఇప్పటికే అసెంబ్లీ ఆమోదం దొరికిన సంగతి తెలిసిందే అయితే... ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ సర్వేకు సంబంధించిన ఓ ఫామ్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఓ కుటుంబానికి సంబంధించిన వివరాలను రెండు పార్టులుగా సేకరించనున్నట్టుగా ఈ ఫామ్ ఫార్మాట్ ఉంది. అందులో చాలా వివరాలకు స్టార్ మార్క్ ఉండటం గమనార్హం..**

## గ్రామాలలో హడావుడి..!!




తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై అసెంబ్లీలోనూ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం (అక్టోబర్ 29న) రోజున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరుతో ఓ ఫామ్‌ను విడుదల చేసింది. ఈ సర్వేలో భాగంగా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. కుటుంబాల నుంచి అధికారులు సేకరించనున్న వివరాలకు సంబంధించిన ప్రశ్నలను ప్రభుత్వం విడుదల చేసిన ఫామ్‌లో పొందుపరిచారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రెండు పార్టులుగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించనున్నట్లు ఈ ఫామ్ ద్వారా తెలుస్తోంది. పార్టు 01లో కుటుంబ యజమానికి సంబంధించిన

2 లో..



2 లో..

# దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన.. తెలంగాణ పోలీస్

## డిఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట :
సూర్యాపేట జిల్లా కేంద్రం నందు నిర్మించిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం డిఎస్పీ ఆఫీసును, నివాస గృహాన్ని సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తం కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని 70 లక్షల పోలీస్ హౌజింగ్ నిధులు, 20 లక్షల పంచాయితీ రాజ్ శాఖా నిధుల నుండి



# సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దు

### కలెక్టర్ త్రిపాఠి

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 4ః
సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దని, పూర్తి జాగ్రత్తగా వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సూపర్‌వైజర్లు, ఎన్యుమేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేటాయించిన ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించాలని, సర్వేకి వెళ్లిన సమయంలో



2 లో..

ఒక వేళ ఎవరైనా ఇంట్లో లేనట్లైయితే మరోసారి అ ఇల్లును సందర్శించాలని, వివరాలు సేకరించిన తర్వాత ఇండ్లకు స్టిక్కర్ అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు 6వ తేదీ నుంచి సర్వేకు

## రేపటినుండి సమగ్ర కుటుంబ సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలతో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు నమోదు చేసుకోనున్నారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు కుటుంబ యజమానితో ఉన్న రిలేషన్, మతం, కులం, సామాజిక వర్గం, మాతృభాష, ఆధార్ కార్డు వివరాలు సేకరించనున్నారు. వీటితో పాటుగా దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారికి సంబంధించి సమాచారం, వైవాహిక స్థితి కూడా నమోదు చేసుకోనున్నారు. మరోవైపు విద్యాభ్యాసానికి సంబంధించిన వివరాలను కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఇందులో ఎలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించారు. విద్యార్హతలు, అత్యున్నత విద్య ఏ మాధ్యమంలో చదివారనే వివరాలతో పాటు... పాఠశాలలో చేరిన నాటికి వయసు, బడి మానేసినట్లయితే అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. వీటితో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన ఉద్యోగ, ఉపాధి వివరాలను కూడా ప్రభుత్వం నమోదు చేసుకోనుంది ప్రస్తుతం చేస్తున్న పనికి సంబందించి వివరాలు.. బిజినెస్ అయితే వార్షిక ఆదాయం, రోజువారి వేతన కార్మికులు అయితే ఈ రంగానికి సంబంధించి వివరాలను నమోదు చేసుకోనున్నారు. ఇక కుల వృత్తులు చేస్తున్నట్లయితే.. వాటికి సంబంధించిన వివరాలు కూడా సేకరించనున్నారు. వార్షిక ఆదాయం వివరాలు, పన్నుకడితే వాటికి సంబంధించిన సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటెయిల్స్ కూడా తీసుకోనున్నారు. వీటితో పాటు కుటుంబానికి ఉన్న భూముల వివరాలు కూడా ప్రభుత్వం సేకరించనుంది. ధరణీ పాస్ బుక్ ఉన్నట్లయితే దాని నెంబర్, ఆ భూమిని ఏరూపంలో పొందారు. భూమి ఏరకం... వ్యవసాయ భూమి అయితే దానికి సాగు నీటి వనరు ఏంటీ. ఒకవేళ కౌలు భూమిలో పంట సాగు చేస్తున్నట్టయితే దానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. దీంతో పాటు రిజర్వేషన్, దానికి సంబంధించిన ప్రయోజనాలు ఇతర వివరాలు కూడా సేకరించనున్నారు. మరోవైపు.. ఆ కుటుంభ సభ్యులు రాజకీయ నేపథ్యం గురించి కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఒక వేళ కుటుంబంలో ఎవరైనా వలస కార్మికులు ఉంటే వాళ్లకు సంబంధించిన వివరాలు కూడా అధికారులు నమోదు చేసుకోనున్నారు. ఇక పార్టు 2లో కుటుంబానికి ఉన్న అప్పులు, ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు. ఎక్కడి నుంచి పొందారు. లాంటి వివరాలతో పాటు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు..? పశుసంపద వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహానికి సంబంధించిన వివరాలు, తాగునీటి వనరులు, వంటకోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం లాంటి వివరాలను అధికారులు సేకరించనున్నట్లుగా విడుదల చేసిన ఫామ్ ద్వారా తెలుస్తోంది. అయితే ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.. నవంబర్ 6వ తేదీ నుంచి మొదలు కానుంది. రాష్ట్ర ప్రణాళిక శాఖకు ఈ సర్వే బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు జీవో నెంబర్ 18ను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన విషయం తెలిసిందే. సమగ్ర కుటుంబ సర్వే చేయాలని ఫిబ్రవరి 4న కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని గతంలో అసెంబ్లీ ఆమోదించడంతో ఈ మేరకు అధికారులు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నారు.

# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీ చేసిన నూతన విధి విధానాలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్‌లైన్స్‌ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ అదేవిధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలనేఃఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు. పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్సి అభివృద్ధి శాఖ డిడి, జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణరావు, ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రునాయక్, ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కృష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై జిల్లా అధికారులు మొదలుకొని గ్రామస్థాయి వరకు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని సంబంధిత శాఖల అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పద్ధతి ప్రకారం ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరో కార్యక్రమం సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే అతి ముఖ్యమైందని ఈ సర్వే కేవలం సమాచార సేకరణకు ఉద్దేశించిందని ఆమె స్పష్టం చేశారు. ఈ సర్వేలో భాగంగా ఈ నెల 6 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు గాను జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్‌ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా తయారు అనంతరం ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం అవసరమని 100 శాతం చిత్తశుద్ధితో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కాగా ఈ సోమవారం (45) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం పింఛన్లు, విద్య, ఉపాధి, వ్యక్తిగత అంశాలు, తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గం వలిగొండ మండలం సంగెం మూసీ వంతెన వద్ద మూసీ పునర్జీవనంపై రైతులతో మాట్లాడి మూసీ వెంట పాదయాత్ర చేసే అవకాశాలు ఉండడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి పరిస్థితులను సమీక్షించారు. ఈ నెల 8న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో వివిధ సంక్షేమ అభివృద్ధి పనులపై సమీక్ష జరుపనుండడంతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నియోజకవర్గాన్ని సంబంధించిన పలు అభివృద్ధి వరాలను కురిపించడానికి సమగ్ర నివేదికలు తయారు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అంచనాలను తయారు చేసుకుని జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆలేరు నియోజకవర్గంపై సంక్షేమ అభివృద్ధి నిధులపై హామీల వర్షం కురిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఇప్పటికే హామీ పొందినట్లు తెలుస్తుంది. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించారు.

## దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన తెలంగాణ పోలీస్

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మించారు. ఈరోజు ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ పోలీస్ శాఖ క్రమశిక్షణ కలిగిన శాఖ అని వృత్తి నిర్వహణలో ఎంతో మందికి సేవలు చేయడంలో పోలీస్ వారు ముందుంటున్నారని కొనియాడారు. సమాజంలో శాంతి భద్రతల రక్షణలో పోలీసు సిబ్బంది పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు శ్రమిస్తున్నారని రాష్ట్ర పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీసు ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేయడంలో నిధులు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ పోలీస్ స్టేషన్లు అనంతగిరి, చింతలపాలెం, పాలకీడు, మద్దిరాల, నాగారం పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ భవనాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ సొసైటీ కృషి చేస్తుంది అని తెలిపినారు. పోలీస్ హౌసింగ్ సొసైటీ ఉత్తమంగా పనిచేయడానికి ఆర్థిక సదుపాయాలు కల్పించడానికి నిధులు ఇప్పిస్తామని తెలిపారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి నూతన కార్యాలయం నందు డియస్‌పి రవి ఛైర్ నందు కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం ఇచ్చి మంత్రి అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు తుంగతుర్తి ఎమ్మెల్యేసామెల్, మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ, పోలీస్ హౌజింగ్ ఐజి రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఛైర్మన్ వేణారెడ్డి, సూర్యాపేట డివిజన్ సిఐలు, యస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వే పట్ల ఎన్యుమరేటర్లు నిర్లక్ష్యంగా ఉండవద్దు

(మొదటి పేజీ తరువాయి..)




వస్తున్నందున జిల్లాలోని గృహ కుటుంబ యజ మానులందరూ ఆధారాలతో సహా అందుబాటులో ఉండాలని కోరారు. సమగ్ర సర్వే వివరాలను గోప్యంగా ఉంచాలని, పూర్తి శ్రద్ధగా పనిచేసి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందన్నారు. అందువల్ల బాధ్యతగా సర్వే చేయాలని తెలిపారు. ఈసర్వే కేవలం రాష్ట్రంలో సమాచార నిమిత్తం, ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు మాత్రమే అని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సర్వే ఫారాలలోని ఖాళీలను ఎలా పూరించాలో తెలియజేసి, ప్రశ్నావళిపై ఎన్యుమరేటర్లకు వివరంగా వివరించారు. కార్యక్రమంలో డీఈవో భిక్షపతి, మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, టీపీవో సోమయ్య, మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, మున్సిపాల్ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న పోలీసులు




**27 బైక్ దొంగతనం కేసులను ఛేదించిన జిల్లా పోలీసులు**
**ఖరీదైన బైకులు లక్ష్యంగా దొంగతనాలు**
**నిందుతుల అరెస్టు,బైకుల స్వాధీనం**
**కేసుల వివరాలను వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఖరీదైన బైకులను దొంగతనం చేస్తున్న అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న కోదాడ పట్టణ, మునగాల పోలీసులు, ఈ కేసులకు సంబంధించిన వివరాలను సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.కోదాడ పట్టణ కేసుకు సంబంధించి ఐదుగురు దొంగలను అరెస్టు చేసి వారి నుండి 21 కేసులలో 22 లక్షల విలువగల 21 బైకులు సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.మునగాల కేసుకు సంబంధించి ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి వారి నుండి 6 కేసుల్లో 3.1 లక్షల విలువగల 6 బైకులు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 28 కేసుల్లో 25 లక్షల విలువగల 27 బైకులు సీజ్, 8 మంది దొంగల అరెస్టు, రాయల్ ఎన్ఫీల్డ్ బైకులు 6, యునికార్న్ బైకులు 7, పల్సర్ బైకులు 10, హెచ్‌యఫ్ డీలక్స్ 2, గ్లామర్ బైకు 1, శైన్ బైక్ 1, స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను ఎస్పీ విలేకరులకు తెలిపారు. కోదాడ పట్టణంలో ఖరీదైన బైక్‌లను గుర్తు తెలియని వ్యక్తులు వరసగా దొంగతనం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు పై కోదాడ పట్టణ పియస్ నందు బైక్ దొంగతనం కేసులు నమోదైనాయి. ఈ కేసులు దర్యాప్తులో ఉన్నాయి. ఈ నెల మూడవ తేదీన కోదాడ పట్టణంలో హుజూర్‌నగర్‌పై ఓవర్ దగ్గర కోదాడ పట్టణ సిఐ రాము అతని సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలపై వస్తున్న ఐదుగురిని అనుమానా స్పదంగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగినదది. వారు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఎ1 బారి నాగరాజు అలియాస్ గుంటూరు నాగరాజు (28 సం.లు డ్రైవింగ్) ఆంధ్రా రాష్ట్రం పల్నాడు జిల్లా, దాచేపల్లిమండలం, తంగెడ గ్రామానికి చెందిన ఎ2 గుంజి రామాంజనేయులు (23 సం.లు డ్రైవింగ్), ఎ3 షేక్ కాసినపల్లి బాష (24 సం.లు వ్యవసాయం), ఎ4 గుంజి కృష్ణ (వ్యవసాయం), ఎ5 తమ్మిశెట్టి వెంకటేష్ (21 సం.లు వ్యవసాయం), ఎ6 గోపాలకృష్ణ (పరారి)లుగా గుర్తించడం జరిగినది. అదుపులోకి తీసుకున్న 5 గురు నిందితులను విచారించగా ఖరీదైన బైకులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. గతంలో కోదాడ పట్టణంలో రాయల్ ఎన్ఫీల్డ్, ఒక యూనికాన్ ఒక పల్సర్ బైక్‌ను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిని విచారించగా సూర్యాపేట టౌన్, కోదాడ టౌన్, హుజుర్‌నగర్, మఠంపల్లి, కాచిగూడ, చైతన్యపురి, ఎల్బీనగర్, దామెరచర్ల, నరసరావుపేట, రెంట చింతల, మాచర్ల, రాజుపాలెం, నకిరేకల్లు (అద్దంకి) పోలీస్ స్టేషన్ల పరిధిలో బైక్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోనగా వీరిని అరెస్టు చేయడం జరిగినది. ఎ1 నాగరాజు సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండల పరిధి మట్టంపల్లి గ్రామంలో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తూ చాకచక్యంగా బైక్లను దొంగతనం చేసేవాడు. మట్టపల్లి ప్రక్కన ఉన్న ఆంధ్రా ప్రాంత తంగెడ గ్రామానికి ఇతని వద్దకు ఎ2, ఎ3, ఎ4లు బైక్ రిపేరు చేయించుకునే వారు. నాగరాజు దొంగిలించిన రాయల్ ఎన్ఫీల్డ్ బైకులను ఎ2, ఎ3 లకు అమ్మినాడు. వీరి మధ్య పరిచయం ఏర్పడి ఎ2, ఎ3, ఎ4లు బైక్ వైర్ కట్ చేసి బైక్ దొంగిలించడం నేర్చుకున్నారు. అప్పటి నుండి ఎ1, ఎ2, ఎ3, ఎ4 మరియు ఎ5లు 5 గురు నిందితులు కలిసి బైక్ దొంగతనాలు చేస్తున్నారు. నింధితుల నుండి 22 లక్షల విలువగల 21 బైక్స్ రాయల్ ఎన్ఫీల్డ్ 6, యూనికాన్ 7, పల్సర్ 5, హెచ్ఎఫ్ డీలక్స్ 2, షైన్ 1 బైక్‌లను సీజ్ చేయడం జరిగినది. 5గురు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగినది. ఈ కేసులో భాగంగా పనిచేసి సిసియస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, సిసియస్ యస్ఐ శ్రీకాంత్ మరియు సిసియస్ సిబ్బందిని, కోదాడ పట్టణ సిఐ రాము, కోదాడ టౌన్ పియస్ సిబ్బంది టెక్నికల్ టీం సిబ్బందిని, కేసు పర్యవేక్షణ చేసిన డియస్‌పి శ్రీధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ రివార్డ్స్ అందించి అభినందించారు.మునగాల కేసు వివరాలు ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.ఈ కేసు ధర్యాప్తులో ఉన్నది.విచారణ జరుగుతుండగా ఈనె 3వ తేదీన మునగాల యస్ఐ ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి ముకుందాపురం గ్రామ బస్ స్టేజీ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా మోటారు సైకిల్‌లో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగినది. ఆంధ్రా రాష్ట్రం యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలానికి చెందిన వారీగా గుర్తించడం జరిగినది. ఎ1 మెచ్చర్ల శ్రీను (22 సం.లు, క్యాటరింగ్ వృత్తి), ఎ2 అలుగుల తరుణ్ (20 సం.లు లారీ క్లీనర్), ఎ3 కొంక చిన్ను అలియాస్ కోడి (10 సం.లు దుకాణం) ముగ్గురు ముకుందపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగతనం చేయించినట్లు ఒప్పుకున్నారు. అలాగే కోదాడ పట్టణంలో 3 బైక్స్ దొంగతనం, పెనుములూరు పియస్ పరిధిలో 1 బైక్, విజయవాడ 5వ టైన్‌లో 1 బైక్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి నుండి 5 పల్సర్ బైక్‌లు, ఒక హోండా ప్యాషన్‌బైక్ స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఎ1 మెచ్చర్ల శ్రీను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నందు పనిచేసేవాడు మరియు క్యాటరింగ్ పనిచేసేవాడు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోక డబ్బులు ఎలాగైనా సంపాదించాలని ఫాస్ట్ పుడ్ సెంటర్ నందు పరిచయమైన స్నేహితుడు ఎ2 తరుణ్, మరో ఎ3 స్నేహితుతు చిన్నులతో కలిసి ముకుందాపురం, కోదాడ ప్రాంతంలో బైక్స్ దొంగతనాలు చేశారు. నింధితులు వారి జల్సాల కోసం డబ్బ సంపాదించడం లక్షంగా రోడ్లపై, ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైక్స్‌ను టార్గెట్ చేసి దొంగతనంచేసేవారు. దొంగతనం చేయగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. నిందితుడు ఎ2పై గతంలో ఖమ్మం జిల్లా మధిర, యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల పోలీస్ స్టేషన్స్ నందు 2 బైక్స్ దొంగతనం కేసులు నమోదైనాయి. ఈ కేసు చేదనలో బాగా పనిచేసిన మునగాల యస్.ఐ. ప్రవీణ్ కుమార్, మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బందిని, కోదాడ టౌన్ పిఎస్ టెక్నికల్ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను, కానిస్టేబుల్ యల్లారెడ్డి, సతీష్‌లను కేసు పర్యవేక్షణ చేసిన మునగాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణా రెడ్డి, కోదాడ డియస్‌పి శ్రీధర్ రెడ్డిలను రివార్డ్స్ ఇచ్చి అభినందించారు.

## దండు మల్కాపురం వద్ద తప్పిన పెను ప్రమాదం

**జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు బోల్తా**
**పలువురి ప్రయాణికులకు స్వల్ప గాయాలు**

**చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని బొర్రోళ్లగూడెం స్టేజికి సమీపంలో సోమవారం పెను ప్రమాదం తప్పింది. పోలీసులు, ప్రయాణికులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడకు వెళ్తున్న మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు డ్రైవర్ ఐతగాని జానయ్య అతి వేగంగా నడిపి ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 48 మంది ప్రయాణికులు ఉన్నారు. అందులో డ్రైవర్ యాదయ్యతో పాటు నార్కట్‌పల్లికి చెందిన రేషన్ డీలర్ బొప్పని విజయ, మారుపాక అనిత, భూష్పాక అండాలు, కె.సుగుణమ్మలు స్వల్పంగా గాయపడ్డారు. రోడ్డుప్రమాద విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ మన్మదకుమార్ తెలిపారు.



## వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త*



వైద్యుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥శిల్పిని కోరారు. కొండమడుగు పిహెచ్‌సిని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాంప్రహెన్సీ హెల్త్ సర్వీస్‌లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రత్యేక వైద్యుల సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి జిఆర్.శ్రావణ్‌కుమార్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

*బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త*

అత్తగారి ఇంటి వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గొల్లగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. సిఐ ప్రబాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేకల స్వప్న(34) గొల్లగూడెంకు చెందిన మేకల గణేష్‌తో వివాహం జరిగింది. గత కొద్ది రోజులుగా భర్త గణేష్‌తో పాటు అత్త లక్ష్మమ్మ, బావ రమేష్‌ను అదనం పట్నం కోసం వేధించడంతో వేధింపులు తాళలేక ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి అన్న తర్రె నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఏపీకు చెందిన ఉన్నతాధికారికి తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

-స్వల్ప గాయాలు కావడంతో ఉపశమనం
-సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలింపు
-సంఘటన స్థలాన్ని పరిశీలించిన కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ




**మునగాల ప్రభాతవార్త:** హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి 65పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్ ప్రయాణిస్తున్న వాహనం ఎదురుగా వెళుతున్న వాహనాన్ని ఢీ కొట్టగా ఐఏఎస్ అధికారి వాణి ప్రసాద్‌కి స్వల్ప గాయాలు అయినా సంఘటన సోమవారం మండల పరిధిలో ఆకుపాములలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి 65పై హైదరాబాదు నుండి విజయవాడ వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్ ప్రయాణిస్తున్న ఫార్చునర్ వాహనం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వెళుతున్న శాంట్రో వాహనాన్ని వెనుకనుండి ఢీకొనగా వాణి ప్రసాద్ ప్రయాణిస్తున్న ఫార్చునర్ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పోలాలలోకి దూసుకెల్లడం జరిగింది. ఈ సంఘటనలో వాణి ప్రసాద్‌కి స్వల్ప గాయాలు కాగా వెంటనే అంబులెన్స్‌లో సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌లోకి ఆమెనే తరలించడం జరిగింది. ఈ సంఘటనలో రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న కోదాడ ఆర్డిఓ సూర్యానారాయణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలతో బయటపడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్‌కు మెరుగైన వైద్య సహాయం కోసం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం భారీగా కనిపిస్తున్నప్పటికీ స్వల్ప గాయాలతో బయటపడటంతో ఒక్కసారి ఆమె ఊపిరి పీల్చుకున్నారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు అందినట్లు తెలుస్తుంది.

## పీఎం జన్మాన్ కార్యక్రమం ప్రారంభం

**పెద్దవూర, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండలంలో పీఎం జన్మాన్ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఎంఎంయు ద్వారా గిరిజన తండాలలో తిరుగుతూ కావాల్సిన హెల్త్ చెకప్స్ చేస్తారు. బీపీషుగర్, టీబీ, లెప్రసీ, గర్భవతులను చెకప్ చేస్తారని తెలిపారు. కావాల్సిన మందులు, టెస్ట్‌లు చేస్తారు. ఈ వాహనం నెలలో ఒకసారి సెలక్ట్ చేసిన గ్రామానికి వెళ్లి సదుపాయం అందిస్తుంది. అలాగే పీహెచ్‌సీ స్టాఫ్‌కి వివిధ ప్రోగ్రాంల గురించి రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగిందని డిప్యూటీడీఎంహెచ్‌వో గీతావాణి తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమలిపురి గురుకుల పాఠశాలలో గమనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఆడపిల్లలకు వాట్సఅప్ గ్రూపులో మెసేజ్లు చేయవద్దని, పెద్దవారి కంటే పిల్లలే ఎక్కువగా ఇంటర్నెట్ ఫోన్లు ఉపయోగిస్తున్నా రన్నారు. అలాగే సైబర్ నేరాలపై ఎక్కువగా తల్లిదండ్రులు, విద్యార్థులు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. గమనం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు అంకతి అనసూయ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని వారన్నారు. ఈరోజు సైబర్ నేరాలు అనేక రూపాల్లో జరుగుతున్నాయని, పేరెంట్స్ కి ఫోన్ చేసి



కొంతమంది సైబర్ నేరగాళ్లు మీ అబ్బాయి బ్యాగులో డ్రగ్స్ దొరికిందని, పోలీసులు అరెస్టు చేశారని, ఫోన్లు చేసి వారిని ట్రాక్లో పెట్టి అనేక రకాలుగా మోసం చేస్తూ లక్షల రూపాయలు వారి దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. చదువు లేని వారి నుండి ఉద్యోగస్తుల వరకు రోజుకు తెలుగు రాష్ట్రాల్లో ఐదు కోట్ల రూపాయల వరకు పోగొట్టుకుంటున్నారు. ఈ సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాలంటే ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రూబీ రాణి, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కోదాడ



వార్త

# దేవాలయానికి పంట కౌలు డబ్బులు విరాళం అందజేత

మునగాల ప్రభాతవార్త:



దేవాలయ దీప ధూప నైవేద్యాల కోసం మునగాల గ్రామానికి చెందిన వృద్ధురాలు తన పంట కౌలును విరాళంగా దేవాలయ కమిటీ వారికి అందింతి దాతృత్వం చాటుకున్న సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు తూముల వీరస్వామి మాట్లాడుతూ.. మునగాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి మునగాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు పెనుగొండ విశ్వనాథం గారి జ్ఞాపకార్థం వారి సతీమణి సీతారత్నం, వారి కుమార్తెలు అల్లుళ్లు ఒక ఎకరం పొలం భూదానంగా దేవాలయానికి ఇస్తామని గతంలో వాగ్దానం చేయడం జరిగిందని.. అట్టి పొలానికి సంబంధించి సీతారత్నం తదానంతరం దేవాలయానికి చెందుతుందని కమిటీ వారికి గతంలోనే సీతారత్నం కుటుంబ సభ్యులు తెలిపారని, ఇట్టి వాగ్దానంలో భాగంగా నేడు కార్తీక మాసం మొదటి కార్తీక సోమవారం సందర్భంగా పెనుగొండ విశ్వానాథం భార్య సీతారత్నం ఈ ఖరీఫ్ ఎకరం వరి పంట కౌలు డబ్బులు రూ.15వేలు నగదును వారి నివాసం నందు దేవాలయ కమిటీ వారికి నేడు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. దేవాలయ అవసరాల నిమిత్తం సహృదయంతో సీతారత్నం కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించినందుకు దేవాలయ కమిటీ పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గంధం అంజయ్య, పివిడి ప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాయిమందిర వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

నడిగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :



స్థానిక శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజామున కాకడ హారతి నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. 24 గంటల పాటు అఖండ సాయినామ సంకీర్తన చేపట్టారు. నేడు వార్షికోత్సవ వేడుకల్లో అభిషేకాలు, ప్రత్యేకపూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రేపాల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి రమణారావు, ఏకాహం దాత వెంకటరెడ్డి కుటుంబసభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, శ్రీనివాసరావు, సూర్యప్రకాషరావు, సత్యనారాయణ, బాలాజీనాయక్, దయాకర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీయం మండల మహాసభ

నడిగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో సీపీయం 8వ మండల మహాసభ ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ అన్నారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, పలువురు జిల్లా నాయకులు ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండల మహాసభలో ప్రజల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతంపై జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. పార్టీ బాధ్యులంతా మండల సభకు హాజరై విజయవంతం చేయాలని సత్యనారాయణ కోరారు.

# విద్యార్థులు నైపుణ్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కోదాడ ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, తమకున్న నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇటీవల జరిగిన కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పతకాన్ని సాధించిన నేపథ్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ.. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారికున్న నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉన్నత



శిఖరాలు అధిరోహించాలన్నారు. పోటీల్లో విద్యార్థులు గెలిచేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు అక్షయ్, సాదిక్, హరీష్ కుమార్, ప్రవళిక, విగ్నేశ్వర చారిలు గోల్డ్ మెడల్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ, సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, బాల సాహిత్య పుస్తక, కథా రచయిత ఎం.జానకిరామ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో అభిషేకాలు

నడిగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :

కార్తీకమాసంలో భాగంగా మొదటి సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభిషేకాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. మొదటి కార్తీక సోమవారం కావడంతో ఉపవాస దీక్షలను ఆచరించారు. దీపాలను వెలిగించు కున్నారు. నడిగూడెం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, శ్రీరంగా పురం, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# వ్యక్తిత్వ వికాస తరగతులు

నడిగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :

నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్ మాట్లాడుతూ .. తరగతుల్లో నేర్చుకున్న విషయాలను అమలు చేయాలన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు ఉపేందర్ విద్యార్థులకు పలు సూచనలను ఇచ్చారు. వ్యక్తిత్వ వికాస పెంపుదలకు తోడ్పడే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొదించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.



# సాయిబాబా మందిరానికి పంచలోహ విగ్రహాల బహూకరణ

నడిగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :



స్థానిక శ్రీసాయిబాబా మందిరానికి పంచలోహాలతో తయారు చేసిన వినాయకుడు దత్తాత్రేయ విగ్రహాలను నడిగూడెం గ్రామానికి చెందిన బుధ్వ మహేష్సులోచన దంపతులు వారి కుమార్తె దివ్యశ్రీ సోమవారం అందజేశారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మకు విగ్రహాలను అందజేసి ప్రత్యేక పూజలను చేపట్టారు. అభిషేకాలు నిర్వహించారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేపాల పురుషోత్తం, రమణారావు, శ్రీనివాసరావు, ఉపేందర్, అప్పారావు, బాలాజీనాయక్, సత్యనారాయణ, ఉషారాణి, విజయ, దయాకర్, ఉషా, సూర్యప్రకాషరావు, వెంకటేశ్వర్లు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డా నారాయణరావును పరామర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

చిలుకూరు, నవంబర్ 4 ప్రభాతవార్త: చిలుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణను సోమవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి



పరామర్శించారు. నారాయణరావు ఆరోగ్య విషయాలనుఅడిగి తెలుసుకున్నారు. నేటి తరానికి ఆదర్శప్రాయుడు దొడ్డా నారాయణరావు అని అన్నారు. స్వార్థ ప్రయోజనాలకంటే సమాజ శ్రేయస్సు కోసం కమ్యూనిష్టు బావాల కోసం పోరాడిన మహనీయుడు నారాయణరావు అన్నారు.అలాంటి వ్యక్తుల అడుగు జాడల్లో నడవాలన్నారు. నారాయణరావుతో ఆ నాటి రాజకీయ ప్రస్థావనాలను కొద్ది చేపు చర్చించారు. ఆయన వెంట నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు శంకర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు సాముల సివారెడ్డి, వరప్రసాదరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎల్లార్ఎస్ మిశాతో ఇన్చార్జ్ ఎంపిడివో చేతివాటం

...ప్రభుత్వ వాటా సరే , మరి నా వాటా సంగతేంటి
..గ్రామ పంచాయతీలకు తానే బాసు అని విర్రవీగుతునన వైనం
...తన జిపినే కాకుండా అన్ని జిపిలలో ఇన్వాల్‌మెంట్
..తోటి కార్యదర్శులను సైతం వేధిస్తున్నట్లు ఆరోపణలు
..నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎంపిడివోతీరు
...ఇన్చార్జ్ ఎంపివోకు మండల వ్యాప్తంగా బాధితులు

*చింతపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:*

లేఅవుట్‌లు క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాన్ని కొందరు కార్య దర్శులు కారణంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నట్లు తెలుస్తోంది.మండలంలోని పలు గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుంవా కొందరు లేఅవుట్‌లు చేసి ప్లాట్లను విక్రయించడం జరిగింది.ప్లాట్లు కొనుగోలు చేసినవారికి తమ ప్లాట్ల హద్దులు, ఉనికిగా తెలియపోవడంతో ప్లాట్లు తమదా కాదా అనే మీమాంసలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకం అనే అవకాశాన్ని వినియోగించుకోవడానికి సదరు కొనుగోలు దారులు ఆయా గ్రామాల గ్రామ పంచాయతీలలో ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తులు చేసకుని తమ ప్లాట్లను క్రమ బద్ధీకరించు కుంటున్నారు. ఇదే అదనుగా భావించిన ఒక కార్యదర్శిగా , ఇన్చార్జ ఎంపివోగా విదులు నిర్వహిస్తున్న వ్యక్తి తన చేతివాటాన్ని ప్రదర్శించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం నసర్లపల్లి , నెల్వాలపల్లి గ్రామాలకు కార్యదర్శిగా పని చేస్తూ ఇన్చార్జ్ ఎంపివోగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి అడ్డు అదుపు లేకుండా తోటి కార్యదర్శులను, రియల్టర్‌లను, ఇటుకబట్టీల వ్యాపారులను వేధింపులకు గురి చేసునతన్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఒక రియల్టర్ వ్యాపారి తన లేఅవుట్ క్రమబద్ధీకరించుకోవడానికి సదరు ఇంచార్జ్ ఎంపివోను సంప్రదించగా, లక్ష రూపాయలను డిమాండ్ చేసినట్లు సదరు వ్యాపారి తెలిపారు. కుర్మేడు గ్రామ కార్యదర్శి సుమారు 2 నెలల క్రితం సస్పెండ్ కావడంతో ఆ బాధ్యతలను కురంపల్లి కార్యదర్శికి అప్పగించారు. ఆ గ్రామ పంచాయతీ కూడా తన పరిధిదేనని, మండలంలో ఏ గ్రామ పంచాయతీ పనులైనా తానే చేస్తానని , కుర్మేడు గ్రామానికి చెందిన అతని వద్దనుండి డాక్యుమెంట్ తీసుకుని 20 గడుస్తున్నా ఫైల్ ప్రొసీడింగ్ చేయకపోగా లక్ష రూపాయలను డిమాండ్‌చేయడంతో ఎంచేయాలో దిక్కుతోచని స్థితిలో వార్త ప్రతినిధికి సమాచారం అందించాడు. అంత డబ్బు తాను ఇచ్చుకోలేనని ప్రభుత్వం నిర్ణయించిన ధరకుఅనుగుణంగా చలాను ద్వారా గాని,మీ సేవ ద్వారా గాని రుసుము చెల్లిస్తానని చెప్పినా అతను వినకపోగా, ప్రస్తుతం తాను ఇన్చార్జ్ ఎంపివోనని మండలంలో ఏ గ్రామ పంచాయతీలలోనైనా సరే లేఅవుట్లు చేసినా ,మరే ఇతర పనులు ఉన్నా తానే చేసి పెడతానని హామీ ఇచ్చినట్లు రియల్టర్ బాధితుడు తెలిపారు.ఈ నేపథ్యంలో సదరు ఇంచార్జ్ ఎంపివో గ్రామ పంచాయతీల కార్యాలయాల డాటాను సేకరించడం కోసం పాస్వర్డ్‌లను సైతం తన దగ్గరే ఉంచుకుని ఆయా గ్రామాల కార్యదర్శులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.తన వద్దకు ఏపనికై వెళ్లినా ప్రభుత్వ వాటా ఇంత,నా వాటా ఎంత అంటూ ..ఎంతో కొంత అమౌంట్ తీసుకోకుండా పనులు చేయడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇంత తతంగం జరుగుతున్నాకానీ ఎంపిడివో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయమై జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏవిదంగా స్పందిస్తారో చూడాలిమరి.

# నాగమ్మ చెరువు ఉనికి ఎక్కడ

...బఫర్ జోన్‌లో లే అవుట్‌లు ఎలా సాధ్యం
...ఫీడర్ ఛానల్స్ సైతం మూతబడిన వైనం
...బఫర్ జోన్‌కు ప్రభుత్వ అనుమతులు ఎలా ఇచ్చారు
...హైడ్రా పరిధిలోకి సాయి సన్నిధి వెంచర్
..ప్లాట్లు కొనుగోలుదారుల పరిస్థితి ప్రశ్నార్థకం




**చింతపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలోని గడియ గౌరారం,వర్కాలా,చింతపల్లి గ్రామాలను కలుపుకుని మండల కేంద్ర పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ పరిస్థితి హైడ్రా పరిధిలోకి రానున్నదని కొనుగోలుదారులు బెంబేలెత్తి పోతూ ప్లాట్లు కొనుగోలు చేయడానికి వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.ఇందుకు కారణం ఈ లేఅవుట్ చేసిన సర్వే నెంబర్‌లలో ఉన్న వెంచర్ ప్రాంతం పూర్తిగా బఫర్ జోన్‌తోపాటు కుంట కట్టలు కనుమరుగు చేసిన ప్రాంతంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. రాజకీయ నాయకుల పలుకుబడులతో 6,శ్రీ మిత్ర డెవలపర్స్ వెంచర్లలో ప్లాట్లు విక్రయిస్తున్న సదరు ప్లాట్లు కొనుగోలు చేసేవారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోందని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.అసలు బఫర్ జోన్‌లు డిటిసిపి లేఅవట్‌లకు పర్మిషన్ ఇచ్చిన అధికారులు ఎవరూ...నాగమ్మ చెరువు ఉనికి కనుమరుగు కావడానికి కారణం ఏమిటి, వెంచర్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో నాగమ్మ చెరువు మూఏడు కుంట కట్టలతో పాటు వాగులు వంకలు కుంట కట్టలకు సంబందించిన 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంది.అన్ని వివరాలు క్లుప్తంగా మీ వార్త శీర్షికలో రేపటి కథనంతో మీ ముందుకు.....

## నూతన ఆర్డీవోను కలిసిన బంజారా సంఘం నాయకులు

*కొండమల్లేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు రామవత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున దేవరకొండ డివిజన్ నూతన ఆర్డీవోగా విచ్చేసిన రమణారెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడం బంజారాల అభివృద్ధికి సహకరించాలని, కొండమల్లేపల్లి పట్టణంలో నిర్మించబోయే బంజారా భవన్ భవనానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల్‌ముంతల్‌పహాడ్ మాజీ సర్పంచ్ రమావత్ రవినాయక్, దంజిలాల్ తండా మాజీ సర్పంచ్ బీమ్‌సింగ్, గణ్యానాయక్, తండా మాజీ సర్పంచ్ రాములు, గుడి తండా మాజీ సర్పంచ్ మధు, చెన్నారం మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, జెమ్లా నాయక్, వశ్రామ్, గౌరికుంట తండా, రమావత్ కృష్ణ నాయక్, కొండమల్లేపల్లి మండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమావత్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పంగ శ్రీనివాస్ యాదవ్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:** పొలం పనుల కోసం వెళ్లి ఆకస్మాత్తుగా మృతి చెందిన యువ రైతు పంగ శ్రీనివాస్ యాదవ్(39) బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు.



మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సోమవారం మృతి చెందిన యువరైతు పంగ శ్రీనివాస్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి ఆయన మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్న వయస్సులో యువరైతు పంగ శ్రీనివాస్ యాదవ్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య యాదవ్, బోడ యాదయ్య యాదవ్, అందుగుల రాము, గుండెబోయిన లింగం యాదవ్, ముక్కమల్ల రాజలింగం, పంగ యాదయ్య, బచ్చనబోయిన యాదయ్య, బచ్చన బోయిన శ్రీనివాస్, పంగ లాలయ్య, బూరుగు యాదయ్య, కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

: ఆర్డీవో రమణారెడ్డి



**కొండమల్లేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని దేవరకొండ ఆర్ డీవో రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లులు చెల్లింపుల కోసం ల్యాబ్‌లో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొత్త ట్యాబ్‌లు కెటాయించబడిన కేంద్రాల నిర్వహకులు తక్షణమే డివైస్ మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళం, పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్ఫలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. వారి వెంట డీటీసీఎస్ హన్మంత్, శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, సీఈవో పల్లా తిరుపతి రెడ్డి, ఏఈవో మాధురి, సెంటర్ ఇంచార్జి నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

*పెద్దవూర, నవంబర్ 4 ప్రభాతవార్త:*

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల సమస్యల గురించి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు ముట్టడి కార్యక్రమానికి మండలం నుంచి బయలు దేరిన సర్పంచ్‌లను ముందస్తుగా పోలీసులు సోమవార అరెస్టు చేశారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచ్‌లు అన్నారు. పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని సర్పంచులు అందరూ కోరుకుంటున్నారు. లేనియెడల రాబోయే రోజులలో రాష్ట్రాన్ని భారీ ఎత్తున నిర్బంధించి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, రావుల శ్రీను, తుమ్మపు శ్రీను, రమావత్ చీనా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, నరేష్ నాయక్, మల్లారెడ్డి, రామంజి, శంకర్ నాయక్, రమణా రెడ్డి తదితరులను అరెస్టు చేశారు.



# రైతులను ఇబ్బంది పెడితే సహించం

..సిసిఐ అధికారులపై గరం

...డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు,4నవంబర్,ప్రభాతవార్త:** సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తిని కొనుగోలు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిసిఐ అధికారులపై మండిపడ్డారు.ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటను రైతులు సిసిఐ ద్వారా గిట్టుబాటు ధరకు అమ్మకుండా దళారులకు క్వింటాకు 4నుంచి 5 వేల రూపాయలకు అమ్మడంవల్ల రైతులు నష్టపోతున్నారని జిల్లా అదనపు కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడగా, రేపటినుండి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలుకు చర్యలు చేపడతామని తెలిపారు.రైతులు దళారుల చేతిలో మోసపోకుండా సరైన తేమశాతంతో నేరుగా సిసిఐ వద్దనే పత్తిని అమ్ముకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నాయకులు బూడిద లింగయ్య, పాల్వాయి చెన్నారెడ్డి ,పాలకూరి యాదయ్య, జాల వెంకన్న, సాగర్ల లింగస్వామి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, పందుల భాస్కర్, పోలగోని ప్రకాష్,ఎండి అన్వర్,తదితరులు పాల్గొన్నారు.



## సన్నిధాన జిల్లా సగర సంఘం అధ్యక్షుడిగా రవికుమార్ సాగర్

*చండూరు,4నవంబర్,ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగిన నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికల్లో సంఘం జిల్లా అధ్యక్షుడిగా నేర్లకంటి రవికుమార్ సాగర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బల్లురి కరుణాకర్ సాగర్, కోశాధికారిగా కోలుగూరి ప్రవీణ్ సాగర్‌లు ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో జిల్లాలోని వివిద గ్రామాల సగరులు తమ ఓట్లద్వారా సంఘాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవికుమార్ సాగర్ మాట్లాడుతూ తనకు ఓటు వేసి జాతికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన జిల్లా సగరబంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.సగర జాతి ఉద్ధరణకు అహర్నిషలు కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో మన జాతిని వెలుగులోకి తీసకురావడానికి బలమైన పోరాటాలు చేస్తానని, సగర బంధువు లకు ఆపదలో తోడుగా నిలుస్తానని అన్నారు.ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,రాష్ట్ర గౌర వాధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సాగర్,రాష్ట్ర గౌరవ సలహాదారు ఆర్‌బి ఆంజనేయులు సాగర్, రాష్ట్ర మహిళా నాయకు రాలు కోలుగురి అమృతా సాగర్, రాష్ట్ర నాయకులు కళ్లెట్ల మారయ్య సాగర్, లక్ష్మణ్ సాగర్,రామకృష్ణ సాగర్,వివిద గ్రామాల అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులతో పాటు భారీఎత్తున జిల్లా నలుమూలలనుండి సగరులు పాల్గొన్నారు.



## మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదకరం : సిపిఎం

*చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త*

మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. సిపిఎం మున్సిపల్ రెండో మహాసభ అవ్వారి రామేశ్వరీ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో అశాంతి అలజడిలతో బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలను చేస్తుందన్నారు. అభివృద్ధిపై కేంద్రీకరించకుండా ప్రజలను భావోద్వేగాలకు గురి చేస్తూ మత రాజకీయాలను నడుపుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్వహించి ప్రజలకు ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు సిపిఎం నిరంతరం పాటుపడు



తుందన్నారు. ఈనంతరం మున్సిపల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గోశిక కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో సిపిఎం నాయకులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, బట్టుపల్లి అనురాధ, బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, బండారు నర్సింహా, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, శ్రీనివాస్, మల్లేశం, యు.రమేష్, కామిశెట్టి ప్రభాకర్, పాషా, బొడ్డు అంజిరెడ్డి, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు.

## చెరువులో అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

*బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త*



జుపభుత్వం గుర్తించిన చెరువులల్లో అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నీటి పారుదల శాఖ ఎఈ దీప్తి పేర్కొన్నారు. సోమవారం బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడలోని లింగమయ్య కుంటను స్థానిక నీటి పారుదల శాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు. లింగమయ్య కుంట అలుగును కొందరు నిబంధనలకు విరుద్దంగా వవ్వారని, వచ్చిన సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువు అలుగును ధ్వంసం చేసిన వారి అక్కడి మట్టితో చెరువులో పోసి నిబంధనలకు విరుద్దంగా పూడ్చినట్లు గుర్తించినట్లు తెలిపారు. ధ్వంసమైన పనులను వెంటనే చేపడతామన్నారు. ఈ మేరకు సేకరించిన నివేధికను ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆమె వెంట నీటి పారుదల శాఖ సిబ్బంది శివప్రసాద్, అశోక్ తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : విష్ణువర్ధన్ రెడ్డి

*మద్దిరాల, నవంబర్ 4 ప్రభాతవార్త:*

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల విషయమై హైదరాబాద్‌కు బయలుదేరిన మండల సర్పంచ్‌లను మార్గ మధ్యలో పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని మండల సర ్పంచుల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచులకు రావాల్సి న పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సి ంది పోయి, శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయడం, సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరం. మేము ఊరు కోసం చేసిన అభివృద్ధి పనుల విషయమై రావాల్సి న బిల్లుల కోసం శాంతియుతంగా చేపట్టిన కార ్యక్రమాలను ఇలా అడ్డుకోవడం ప్రభుత్వం క్షక సాధింపు చర్య అన్నారు. అరెస్టు అయిన వారిలో వెలుగు వెంకన్న, వల్లపు యాకయ్య, బరపటి ఉపేందర్, దామర్ల వెంకన్న తదితరులు ఉన్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆర్డీవో శ్రీదేవి

*మునుగోడు,4నవంబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని డిఆర్‌డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పలివెల ,కిష్టాపురం,కొంపల్లి ,కొరటికల్, బీరెల్లిగూడెం గ్రామాలలో చండూరు ఆర్డీవో శ్రీదేవి మండల ప్రత్యేక అధికారి మురళితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి , దళారుల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సెంటర్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు ఆరబెట్టుకుని తీసుకురావాలని, మట్టిపెళ్లలు,తాలు ,దుమ్ము లేకుండా ,మ్యాచర్ 17 శాతం ఉండేలా చూసుకుని తీసుకురావాలని తెలిపారు.రైతులు తమ పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు బ్యాంకు పాస్‌పుస్తకం జీరాక్స్‌లను ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంకు సంబందించి డబ్బులు వెంటనే రైతు ఖాతాలో పడేలా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్య క్రమంలో వారి వెంట ఎమ్మార్వో నరేందర్, ఎంపిడివో విజయ్ భాస్కర్, ఎపిఎం మైశేశ్వర్‌రావు, ఏవో పద్మజ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివోఏలు,గ్రామ పెద్దలు,రైతులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళాకారులకు పెండింగ్ పించన్లు మంజూరు చేయాలి

...సంఘం నాయకులు



**చండూరు,4నవంబర్,ప్రభాతవార్త:** గ్రామీణ కళాకారులకు ప్రతి నెల వచ్చే పింఛన్ రావడంలేదని 5 నెలలు గడుస్తున్నా నేటి వరకు అందలేదని కళాకారుల సంఘం నాయకులు ఆవేధన వ్యక్తం చేశారు.వయసు పైబడిన వృద్ధ కళాకారుల పింఛన్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కళాకారులకు పింఛన్ 6వేల చేస్తామన్నారని ,తక్షణమే ప్రభుత్వం స్పందించి కళాకారుల పింఛన్ 6వేలకు పెంచాలని అన్నారు. అదేవిదంగా ఇల్లు లేని వృద్ధ కళాకారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరారు.ఉచిత బస్సు సౌకర్యం కళాకారులకు వర్తింపజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ కళాకారుల సంఘం అధ్యక్షులు ఏలె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి భావండ్ల కొండయ్య,గుర్రం మల్లయ్య, రాపోలు పరమేశ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సొమ్ము కాజేసిన విబికె

ప్రదాన రహదారిపై రాస్తారోకో చేపట్టిన మహిళలు

సుమారు గంట పాటు ట్రాఫిక్ జాం

పోలీసులు గ్రామస్తుల మద్య వాగ్వాదం

**రామన్నపేట, నవంబరు4 ప్రభాతవార్త** మండలంలోని దుబ్బాక గ్రామంలో 24 మహిళా సంఘాల సొమ్ము సుమారుగా 70 లక్షల రూపాయలు కాజేసిన విబికె కాటెపల్లి లింగస్వామి. వెలుగు సిసి బ్యాంకు అదికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం జరిగిందని గ్రామ మహిళలు,మహిళా సంఘాల సభ్యురాళ్ళు పెద్ద ఎత్తున స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. అనంతరం చిట్యాల భువనగిరి రహదారిపై భారి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఆందోళనకారులకు నచ్చచెప్పే ప్రయత్నంలోభాగంగా వాగ్వాదం చోటుచేసుకుంది వెలుగు సిసి వచ్చి వివరణ ఇవ్వాలోగా మహిళా సంఘాల సభ్యులు ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే పోలీసులు వెలుగు సిసి ని తమ కస్టడిలోకి తీసుకున్నారు.అనంతరం ఎంపిడివో యాకుబ్ నాయక్,మహిళా సంఘాల సభ్యులకు దోపిడికి పాల్పడ్డ వ్యక్తిని చట్టరిత్యా విచారణ చేపట్టి మహిళా సంఘాల సొమ్ము ఏ సంఘంలో ఎంతెంత డబ్బు కాజేసాడో



వివరాలు తెలుసుకుని ఎవరి సంఘం డబ్బులు వాళ్ళకి ఇప్పిస్తామని చట్ట రీత్యా శిక్షపడేలా చూస్తామని మహిళలకు హామి ఇవ్వడంతో ధర్నా విర మించారు. కాయ కష్టం చేసి ప్రతి నెల మహిళా సంఘాల డబ్బులు చెల్లిస్తుంటే బ్యాంకు అదికారులతో వెలుగు సిసి విబికె ఇరువురు ఒకటై పేదల సొమ్ము కాజేసారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్బంగా అన్నారు, ఆందోళన కారులకు ప్రజా సంఘాలు రాజకీయ పార్టిలు మద్దతు తెలియజేసారు.

## చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక, కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ ప్రభాతవార్త*



విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్ లో ప్రావీణ్యతను పెంచడానికి సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడానికి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా చెకుముకి సైన్స్ సంబురాల నిర్వహణ తోడ్పడుతుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం తెలిపారు. జెవివి నాయకులతో కలిసి ఆయన చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. చెకుముకి సంబరాల్లో పాల్గొనుటకు 8,9,10 తరగతుల విద్యార్థులందరు అర్హులు, పాఠశాల స్థాయి ప్రశ్నాపత్రంతో 8,9,10 తరగతుల విద్యార్థులకు పరీక్ష ఉంటుంది. మొదటి స్థానం పొందిన విద్యార్థిని ఎంపిక చేసి ముగ్గురు విద్యార్థుల జట్టును మీ పాఠశాల జట్టుగా పైస్థాయి సంబరాలకు పంపాలని అన్నారు. పాఠశాల స్థాయి : నవంబర్ 07, మండల స్థాయి 21, జిల్లాస్థాయి 28, రాష్ట్రస్థాయి డిసెంబర్ 14, 15, 16. ఈ కార్యక్రమంలో జెవివి నల్గొండ జిల్లా కార్యదర్శులు భద్రయ్య, శంకర్, జెవివి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, డివిజన్ నాయకులు శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన చివరి గింజ వరకు పంటను కొనుగోలు చేస్తాం

: రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్

**చిట్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి నష్టం కగలకుండా ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణ చేస్తామని, పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ కమీషనర్ డిఎస్ చౌహాన్ తెలిపారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు.ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్ల సహకారం అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్‌ను ఈ సంవత్సరం నుండి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జనవరి నుండి రెండు కోట్ల 81లక్షల మంది రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశాలకనుగుణంగా ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. మధ్య దళారీలు, స్వార్థపరుల మాటలను మిల్లర్లు నమ్మవద్దని ప్రత్యేకించి ప్రభుత్వం ధాన్యం సేకరణలో ఒక మంచి పని చేస్తున్నదని, రైతులకు సన్నధాన్యంపై రూ. 500 బోనస్ ఇచ్చినట్లుగానే మిల్లర్లకు మొదటిసారి మిల్లింగ్ చార్జీలను డబుల్ చేయడం జరిగిందని, దొడ్డు ధాన్యానికి 10 నుండి 40 రూపాయలు, సన్నధాన్యానికి రూ.50 మిల్లింగ్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. కేవలం 10శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్ ఇస్తున్నట్లు, ఇతర రాష్ట్రాలలో ఇది నూరుశాతం ఉందని తెలిపారు. సిఎంఆర్ చెల్లించిన వెంటనే బ్యాంకు గ్యారెంటీని రిలీజ్ చేస్తామని , మిల్లర్లు బ్యాంకులో ఉన్న బాకీలతో ఎలాంటి సంబంధం లేదని ఈ విషయాన్ని మిల్లర్లు గుర్తించాలని







అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతనవిధానం పట్ల ఇటు రైతులు, అటు మిల్లర్లు, రేషన్ కార్డుదారులు అందరూ లాభపడుతారని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మిల్లర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. 2024 25 ధాన్యం సేకరణ పై సబ్ కమిటి ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి సమావేశంలో రైతులను భాగస్వాములను చేశామని ప్రభుత్వం చేస్తున్న ఈ మహా యజ్ఞానికి మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. చిట్యాలకు చెందిన రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి ఎప్పుడు తీసుకువచ్చారని అడిగి తెలుసుకున్నారు. సన్నధాన్యం ఎందుకు వేయలేదని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మెకనైజ్డ్ డ్రయర్‌ను పరిశీలించారు. రెండు లక్షలకు రూపాయలకు ప్యాడి క్లీనర్లు వస్తున్నాయని వాటిని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేసేందుకు రూ.200కోట్లు మార్కెట్ కమిటీలకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు 10 మొబైల్ గ్రీన్ డ్రైయర్‌లు కొంటున్నామని, మొదటిసారిగా మెదక్‌లో దీన్ని పరీక్షించడం జరిగింది. దీని వల్ల ధాన్యం శుభ్రము కావడమే కాకుండా తేమశాతం తగ్గుతుందన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో మంచి టార్పలిన్లను సరఫరా చేసినట్లయితే భారీ నష్టం వచ్చినప్పటికీ తేమ శాతం 2కు మించి పెరగకుండా ఉంటుందని అన్నారు. అలాగే బ్లోయర్లు సైతం కొనుగోలు చేయాలని, దీనివల్ల తాలు, తరుగు, తేమశాతం తగ్గుతుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలో ఎక్కడ పంట కోతకు వస్తున్నదో ముందే గమనించినట్లయితే రైతులు వర్షం, తదితర కారణాలవల్ల నష్టపోకుండా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. సెంటర్ ఇంచార్జి నాగరాజుతో మాట్లాడి సన్నధాన్యం వివరాలను, అలాగే ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిసిఓ పత్య నాయక్ తదితరులు ఉన్నారు.




## మట్టి కవి డాక్టర్ బెల్లి యాదయ్యను సన్మానించిన యాతాకుల అంజయ్య

*నకిరేకల్ ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీలో గల స్థానిక వినాయక ఫంక్షన్‌హాల్లో తత్వ కవి ఉదారి నాగదాస్ సాహిత్యం పురస్కారం 2024 అందుకున్న డాక్టర్ బెల్లి యాదయ్య అభినందన సభలో యాతాకుల అంజయ్య మాట్లాడుతూ నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాయ్య మట్టి కవితో నాకు రెండు దశాబ్దాల పరిచయం. వారు నేను మన నకిరేకల్ ఆఫీసర్స్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉగాది తెలుగు కవితల పోటీల్లో పాల్గొనే వాళ్లము వారు నేను ఉత్తమ కవులుగా ఎన్నికైన వాళ్లమే యాదన్న అప్పుడే ఇరువై ఏళ్ల క్రితమే బాగా కవితలు రాసి ఎన్నో సన్మానాలు పొందారని అన్నారు. ఆయన కవితలు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయం మీద, గొర్లు కాసే విధానం, పాడి మీద, పంట మీద, తండ్రి మీద మరియు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో వ్యాస సంపుటాలు రాసారు. ఈ సందర్భంగా ఆయన అభినందన సభలో పాల్గొని వారికి శాలువా కప్పి సన్మానించి అభినందించిన యాతాకుల అంజయ్య తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి.

## పట్టణ సిపిఎం కార్యదర్శిగా బొబ్బిలి సుధాకర్‌రెడ్డి ఎన్నిక

**చిట్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణ సిపిఎం కార్యదర్శిగా బొబ్బిలి సుధాకర్‌రెడ్డి ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య తెలిపారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఆదివారం రోజు జరిగిన సిపిఎం పట్టణ మహాసభలో సుధాకర్‌రెడ్డి కార్య దర్శిగా, ఐతరాజు యాదయ్య, సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక అయినట్లు తెలిపారు. నూతనంగా పదకొండు మంది సభ్యులతో సిపిఎం పట్టణ కమిటి ఏర్పాటు చేయగా, ఆ కమిటి సభ్యులుగా జిట్ట సరోజ, అక్కెనపల్లి నాగయ్య, మాదరగోని వెంకన్న, చిరబోయిన గట్టయ్య, మేడి సుగుణమ్మ, జిట్ట స్వామి, పాలమాకుల అర్జున్, వీరమళ్ళ చంద్రమౌళి, బద్దుల రమేష్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం

**కేతేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలంలోని కేతేపల్లి రైతు వేదికలో సమగ్ర సామాజిక ఆర్థిక ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్‌డివో శేఖర్‌రెడ్డి, ఎంపిడివో బి. శ్రీనివాస్ రావు, తహశీల్దార్, మధుసూదన్‌రెడ్డి, ఏఓ బి. పురుషోత్తం, ఎంఈఓ రాఘవేంద్ర మండల అధికారులు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు హాజరు కావడం జరిగింది.



# ఎమ్మెల్యేను కలిసిన రైతులు, మత్స్యకారులు

<u>*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :*</u>

చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన పలువురు రైతులు, మత్స్యకారులు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గత 15 రోజుల నుంచి పెద్దకాపర్తిలోని పెద్దచెరువు నుండి ఉరుమడ్ల మీదుగా ఎలికట్టె గ్రామానికి పిలాయిపల్లి కాల్వ ద్వారా నీరు వస్తున్నాయని, అయినా గ్రామంలోని చెరువు నిండకపోవడంతో మరో 15 రోజుల పాటు నీటి విడుదలను కొనసాగించాలని వారు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చెరువు నిండి అలుగు పారే వరకు నీటిని విడుదల చేసేలా హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాటం వెంకన్న, శ్రీను, గడిగాలా శేఖర్, అంజయ్య, మత్స గిరి, శ్రీకాంత్, శేఖర్, క్రాంతి, విజయ్,



నర్సింహా, సత్తయ్య, యాదయ్య, ఉయ్యాల నవీన్, ధనంజయ్, అంజయ్య, రామకృష్ణ, రైతులుపాల్గొన్నారు.

# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

<u>*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :*</u>



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయం, ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పరిధిలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయం భూమి 80 ఎకరాలు, ప్రభుత్వ భూమి 20 ఎకరాల భూమికి వెంటనే సరిహద్దులను నిర్ణయించాలని వారు కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ్మా గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల యాదగిరి, నాయకులు ఏర్పుల దామెదర్, ఏర్పుల రాకేష్, పొట్లపల్లి మహేష్, మద్రి హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

<u>*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 4 ప్రభాతవార్త*</u>



రైతులు పండించిన పంటలను విక్రయించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వెంటనే కాంటాలు వేసి వేగవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం, జనగాం, సర్వేల్, గుడిమల్కాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి ధాన్యంను పరిశీలించారు. తేమ శాతం వచ్చిన వెంటనే కాంటాలు వేసి వేగవంతంగా లోడింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంఎఒ పావని, ఎఈఒలు తదితరులున్నారు.

# కార్మికులకోసం సమరశీల పోరాటాలు



**గరిడేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త** కార్మికుల సమస్యలను పరిష్క రించేందుకు నిరంతరం వారికి ఏఐటియుసి అండగా నిలుస్తుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు తెలిపారు. ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా గరిడేపల్లిలోని దిడ్డి సత్యనారాయన భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు 105 సంవత్స రాలుగా కార్మిక లోకానికి అండగా ఉంటు ఏఐటియుసి అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారని తెలిపారు. స్వాతంత్ర్యం కంటె ముందుగా ఏర్పడిన ఏఐటియుసి అనాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన నిలుస్తున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రధానంగా మోడి నియంతృత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక చట్టాలను రద్దుచేయాలని చూస్తే మిలిటెంట్ పోరాటాలు చేపట్టిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే విమానాయం,అంతరిక్షం, ఎల్ఐసి,ప్రైవేటు పరం చేస్తు అంబానీ, ఆదానిలకు కొమ్ముకాస్తున్న మోడి పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కార్మికుల పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణలో ఆర్టీసి కార్మికులపై లాటిచార్జీ, కేసులు పెడుతుంటే వారికి మద్దతు 50రోజుల పోరాట నిర్వహించిన ఘనత ఏఐటియుసికే దక్కుతుందన్నారు. కార్మికులకు అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐటియుసికి అన్ని రంగాల్లోని కార్మికుల మద్దతు లభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, 2వ ఏఎన్ఎమ్‌లతో పాటు అన్ని రంగాల్లోని కార్మికులు ఏఐటియుసిలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు అప్పాచారి, తిరపయ్య, శ్రీను, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సురేష్, రవి, నాగయ్య, దిద్ది రమణమ్మ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలి

<u>*చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త*</u>



వ్యాపారమే లక్ష్యంగా కాకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించేందుకు పాటుపడాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. పెద్దకొండూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ధనలక్ష్మి సీడ్స్, ఫెర్టిసైడ్స్ షాపును ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బద్దం పాండురెడ్డి, జక్కిడి రాంరెడ్డి, కాయితి రమేష్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, మల్లేశం, రైతులు ప్రతాప్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జంగారెడ్డి, నగేష్, భూపాల్‌రెడ్డి, కిష్టయ్య, కరుణాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, షాపు నిర్వాహకుడు కొంతం నవీన్‌రెడ్డి తదితరులున్నారు.

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

<u>*నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*</u>



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శోభ సంతరించుకుంది.కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలయంలో తెల్లవారుఝామునుండే ప్రత్యేక అభిషేక ములు, పూజాది కార్యక్రమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంకాలం ప్రదోష కాలం పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ ప్రాంగణమంతా వివిధ ఆకతులలో ప్రత్యేక దీపారాధనలు నిర్వహించిన భక్తులు తమ బాధలను బాపి కోరికలను తీర్చాలని భగవంతుణ్ణి ప్రార్ధించారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం స్వామి వారికి అభిషేకములు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు.కార్తీక మాసం పరమశివుని అత్యతం ప్రీతికరమైనదని, ఈ మాసంలో వెలిగించే ఒక్క దీపం కూడా మన దోషాలను పాపాలను తొలిగిస్తుందని ఆయన అన్నారు. ప్రతినిత్యం కార్తీక దీపం, కార్తీక పురాణ పఠనం, శివ స్తోత్రములను పఠించడం ఈ మాసంలో తప్పనిసరిగా చేయాలని ప్రధానార్చకులు అన్నారు.కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని ఈ మాసమంతా సాయంత్రం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి మహనీయుల చిత్రపటాలు బహుకరణ

<u>*చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :*</u>



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని నవయుగ చైతన్య గ్రంథాలయానికి ఆగ్రామానికి చెందిన సైనిక్ యూత్ సభ్యులు సోమవారం పలువురి మహనీయుల చిత్రపటాలను బహుకరించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథా లయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో యూత్ అధ్యక్షుడు ఉయ్యాల సాయి, ఉపాధ్యక్షుడు బత్తుల అనిల్, యూత్ సభ్యులు, గ్రంథాలయ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామాలయ వార్షికోత్సవం

<u>*గరిడేపల్లి,నవంబర్ 4 ప్రభాతవార్త*</u>




గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సీతారామ చంద్రస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వేకువఝామునుంచే రామాలయంలో సుప్రభాత సేవతో ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, పంచసూక్తులతో పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చనం, విశేషాలంకరణ స్వామివారి శాంతి కళ్యాణం, నీరాజనం, మంత్రపుష్పం,తీర్థప్రసాద వినియోగం, అననర్పసాద వితరణ నిర్వహించారు. గ్రామ పెద్దలు కీత కోటయ్య,కనకమ్మ దంపతుల పర్యవేక్షణలో మాజి సర్పంచు కీత జ్యోతి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు గ్రామపెద్దలు, యువకులు, మహిళలు దీక్షా వస్త్రాలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రేషన్ షాప్ డీలర్ల ఖాళీల భర్తీ

## -ఇంటింటి సర్వేకు సహకరించాలి

## -సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, నవంబర్ 4 ప్రభాతవార్త*




మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఉన్న రేషన్ షాపులలో ఖాళీగా ఉన్న డీలర్ల పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌విడుదల చేసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. సోమవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 30 రేషన్ షాపులలో డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈనెల 4 నుండి 18 వరకు అర్హులైనఅభ్యర్థులు అయా మండల తహశీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 6 నుండి చేపట్టనున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అధార్‌కార్డు ద్వారా ఇంటి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ అందుబాటులోఉండాలని కోరారు. రేషన్ డీలర్ల నియామకాల్లో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నియామక ప్రక్రియ రాతపరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం, రాయినిపాలెం, జంకుతండా, సీత్యాతండా,మిర్యాలగూడ పట్టణంలో శాంతినగర్, బాపూజీనగర్, వేములపల్లి మండలంలో తిమ్మారెడ్డిగూడెం, రావులపెంట, మాడ్గులపల్లి మండలంలోచెర్వుపల్లి-2, గజలాపురం, కన్నెకల్, అడవిదేవులపల్లి మండలంలో ముల్కచర్ల, దామరచర్ల మండలంలో కొండ్రపోల్, వర్తునాయక్‌తండా, నిడమనూరుమండలంలో బంకాపురం, ఎంజిక్యాంపు, మార్తవారిగూడెం, త్రిపురారం మండలంలో సత్యనారాయణపురం, గంటరావుక్యాంపు, బడాయిగడ్డ,త్రిపురారం-2, కంపసాగర్, అనుముల మండలంలో పాలెం, చింతగూడెం, పెద్దవూర మండలంలో పిన్నవూర, తిరుమలగిరిసాగర్ మండలంలోతిరుమలగిరి-2, అల్వాల, జమ్మనకోట గ్రామాల రేషన్ డీలర్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. పదవ తరగతి పాసై 18 నుండి 40ఏళ్ల వయస్సు కలిగి అదే గ్రామానికి చెందిన వారై ఉండాలని సూచించారు. మిగతా వివరాల కోసం సంబంధిత తహశీల్దార్ కార్యాలయాల్లోసంప్రదించాల్సిందిగా సూచించారు.

# వంగమర్తి వద్ద 30వేల మందితో పునర్జీవ సభ: ఎమ్మెల్యే

*మోత్కూర్ ప్రభాతవార్త:*



విస్తృత్తు తరాల వారికి మంచినీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన కోసం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా వంగవర్తి వద్ద 30 వేల మందితో మూసి పునర్జీవ సభ నిర్వహిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. సోమవారం మోత్కూర్ మండలం పాటి మెట్లలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పునాదిగాని కాల్వ అభివృద్ధి కోసం మజూరైన రూ.267 కోట్ల పనులకు పది రోజుల్లో టెండర్లు వేయనున్నారని తెలిపారు. బునాదిగాని కాల్వ పూర్తయితే మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందని, ఇది సన్నధాన్యాన్ని కూడా వర్తిస్తుందని చెప్పారు. ధాన్యాన్ని తెచ్చే రైతులకు ఇబ్బంది కలగకుండా వ్యవసాయ అధికారులు చూడాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంప్రసాద్, ఎండీఓ నిరంజన్ వలి, ఏపీఎం వెంకటేశ్వర్లు, స్థానిక సంఘ బంధం అధ్యక్షురాలు సంధ్య, మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు పల్లెల సోమిరెడ్డి, మోత్కూర్ పట్టణాధ్యక్షుడు జి.రామచంద్రగౌడ్, నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, బి.విజయ్ రెడ్డి, వ్యవసాయ అధికారి, ఏఈఓలు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## - పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## - తేమ శాతం 8 నుండి 12శాతం లోపు ఉంటేనే సరైన గిట్టుబాటు ధర

## - సిసిఐ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*చింతలపాలెం నవంబర్ 4 ప్రభాతవార్త*



ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటను దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని సిసిఐ బ్రాంచ్ సీనియర్ కాటన్ పర్చేజ్ అధికారి దినేష్ టెలి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని భారతమ్మ కాటన్ మిల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని సి సి ఐ కి తీసుకొచ్చి ప్రభుత్వం ప్రభుత్వం ఇస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని అన్నారు. పత్తిలో తేమశాతం 8 నుండి 12 శాతంలోపు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తారన్నారు. అదేవిధంగా ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు సిసిఐ కేంద్రం తెరిచి ఉంటుందని సోమవారం నుండి శు క్రవారం వరకు సిసిఐ కేంద్రం నడుపుతారని తెలిపారు. ఏదైనా సమాచారం కావాలంటే సిసిఐ బ్రాంచ్ కార్యాలయం నెం.0870-256077కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీధర్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతు సోదరులు, భారతమ్మ కాటన్ మిల్లు యజమాని కాకునూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివోహం శివోహం శివోహం

## - ఆలయాల్లో కార్తీక శోభ

*నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త*



కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాదశర్మ, ఇరువంటి శ్రీనివాసశాస్త్రిల ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతాలచే రుద్రాభిషేకాలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు వేకువజామునే పుణ్య స్నానాలు చేసి ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో పరమ శివుడి దర్శించుకొని తన్మయం పొందారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయాల్లో భక్తులు బారులు తీరి కనిపించారు. పూజా సామాగ్రి దుకాణాలు కోలాహలంగా కనిపించాయి. భక్తులకు కావలసిన ఏర్పాట్లను అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లుసోమయ్య, నాగు బాలమని, సైదులు తదితరులు పర్యవేక్షించారు.

# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగింపు నిర్వహించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిరప తోటలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్ తండాలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మిరప తోటలో ఆశించే చీడపీడల నివారణ మరియు సమగ్ర యజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన శాస్త్రవేత్త సిహెచ్.నరేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప తోటలో కొమ్మకుళ్ల తెగులు మరియు ఎండు తెగుళ్ల ఆశిస్తుందని వాటి నివారణకు రైతులు మేటి రామ్ ప్లస్ ఫైరో క్లోస్టోబిన్ మూడు గ్రాములు లేదా అజాక్సి స్ట్రోబిన్ ప్లస్ టిబ్యుకొనజల్ 1.5 గ్రామ్ లీటర్ నీటిలో కలిపి పచికారి చేయాలి. మరియు వేరు కుళ్ల ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా + సుడోమోనాస్ 10 గ్రాముల లేదా ఉధృతి ఎక్కువగా ఉంటే రసాయన మందులు మెటల్ ఆక్సిన్ + మ్యాంగో జెబ్ మందును ఒక లీటరు నీటికి టు ఎంఎల్ చొప్పున లీటర్ నీటిలో కలిపి చెట్టు పొదల్లో 100 ఎంఎల్ పోయాలి. తామర పురుగులు, నల్లి, తెల్ల దోమ ఆశిస్తే వాటి నివారణకు రైతులు ఎకరానికి 50 నుంచి 100 జిగురు అట్టాలు అమర్చుకోవాలని తెలిపారు. అలాగే వేప నూనె 10,000 పిపిఎం మూడు మిల్లి లీటర్లు లీటరు నీళ్లలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వీటిని పిచికారి చేసినచో తల్లి పురుగులు గుడ్లు పెట్టకుండా నివారిస్తుందని అన్నారు. అలాగే సోలార్ దీపపు ఎర్రను అమర్చుకున్నట్లయితే అన్ని రకాల రసం పీల్చే పురుగులు మరియు రెక్కల పురుగులను ఆ వెలుతురికి ఆకర్షింపబడి చనిపోతాయని తెలిపారు. రైతులందరు సామూహికంగా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించడం వలన మిరప తోటలో ఆశించే పురుగుల నుండి నివారించుకోవచ్చని తెలిపారు. రైతులందరు కేవలం రసాయన ఎరువుల మీదనే ఆధారపడకుండా సమగ్ర యజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉద్యానవన అధికారి, రైతులు, గుగులోత్ బాలాజీ, భూక్య శంకర్, హేమ భాస్కర్, బానోతు యాకుబ్, రవిందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న వ్యాఖ్యలకు ఖండన

### కాంగ్రెస్ నాయకులు నరేందర్

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)

బిసి గర్జన సభలో ఎమ్మెల్సీ మల్లన్న సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్‌ఆర్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ తీవ్రంగాఖండించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా గెలిచిన మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తూపార్టీ నాయకులను విమర్శించడం సరైంది కాదన్నారు. నీ గెలుపులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాత్ర



విస్మరించి నేడు స్వలాభాల కోసం బిసి కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తే ఊరుకోబోమన్నారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు బెజ్జం సాయి, ఎస్‌కె జిందాలున్నారు.

# నేడు ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

### -స్కూల్ గేమ్స్‌ఫెడరేషన్ కార్యదర్శి కె.ఇందిర

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)

ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-19 హ్యాండ్‌బాల్ బాలబాలికల జట్ల ఎంపిక ఈనెల 5న జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వ హిస్తున్నట్లుస్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.ఇందిర తెలిపారు. సోమవారం అమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా డిఇఒ అదేశం మేరకునల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన బాల బాలికలకు హ్యాండ్‌బాల్ జట్ల ఎంపికకు అసక్తి గల క్రీడాకారులు బోనాఫైడ్‌తో పాటు పదోతరగతి మెమోతో ఉదయం 10గంటలకు స్టేడియంలో హాజరుకావాలన్నారు. అదనపు సమాచారం కొరకు సెల్:9640140183ను సంప్రదించాలన్నారు.

# జర్నలిస్టులకు అండగా టిజెఏ సంఘం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిం చడానికి చేసే పోరా టంలో తెలంగాణ జర్నలిస్ట్‌ల అసోసియే షన్ (టిజెఏ) ఎప్పుడు ముందుంటుందని టిజెఏ వ్యవస్థాపకులు, ఎన్. యు.జె.(ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ రాజేంద్రనాథ్, టిజెఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదాలు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని షాదిఖానా (ఉర్దూ ఘర్)లో నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజెఏ) రాష్ట్ర కార్యవర్గ స మావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా జర్నలిస్ట్ అసోసియేషన్‌ను అనేక జిల్లాలలో పక్కన పెట్టారని కానీ జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సంఘం టిజెఏనని అన్నారు. రానున్న అక్రిడేషన్ కమిటీలో టిజెఏకు స్థానం కల్పించాలని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరామన్నారు. జర్న లిస్ట్ లకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా సంఘ పరంగా చొరవ తీసుకొని వారికి కార్పోరేట్ వైద్యం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు సిహెచ్.నీలకంఠం, ఖాసిం, ఖలీల్ అహ్మద్, రఫీ ఘోరి, వాసు, శేఖర్, నాగస్వామి, సురేష్, షేక్ మగ్బుల్ పాషా, కొత్తపల్లి మధుసూదన్, బయ్యారపు రవీంద్ర, వెంకటేశ్వర్లు, యాసిన్, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలి

### - సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 4 (ప్రభాతవార్త)



అకాల వర్షం వల్ల హుజూర్‌నగర్ మండలంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు నష్ట పరిహారం రూ.30 వేలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుసేన్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో వర్షం వల్ల నేలకొరిగిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడు తూ రైతులు రేయనక పగలనక కష్టపడి వేల రూపాయల పెట్టుబడితో సేద్యం చేసి పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు పంట నష్ట వివరాలను సేకరించి రైతులకు న్యాయం జరిగేలా ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తేనె సీతారాములు, తోట సైదయ్య, పార్టీ నాయకులు షేక్ ఖాసిం, షేక్ సైదా, అరవింద్, నర్సింహారావు, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణుల సంరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### - నిత్యాన్నదానసత్రం అధ్యక్షుడు సుందరయ్య

నేరేడుచర్ల నవంబర్ 4 (ప్రభాతవార్త)



ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య అన్నదానసత్రం అధ్యక్షులు బొద్దుపల్లి సుందరయ్య కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ కమ్మరి, వడ్రంగి, కంసరి, శిల్పి, కంచరి ఈ పంచాదాయిలను కలిపి విశ్వబ్రాహ్మణులుగా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో 21 లక్షలకు పైగా ఉన్న విశ్వ బ్రాహ్మణుల కుటుంబాల సముద్ధరణకై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు విశ్వ బ్రాహ్మణులకు తగు సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ యువతకు స్వయం ఉపాధి కొరకు బ్యాంకులతో సబంధం లేకుండా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కులవృత్తినే నమ్ముకుని దారిద్ర్యరేఖ దిగువన జీవిస్తున్న విశ్వ బ్రాహ్మణులకు నెలకు రూ.5 వేల పెన్షన్‌తోపాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తగు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదానసత్రం ప్రధాన కార్యదర్శి తునికిపాటి జగన్నాధచారి, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, తునికిపాటి మల్లాచారి, సూరోజు సీతారాములు, లింగాచారి, వెంకటేశ్వర్లు, శంకరాచారి, సురేంద్రచారి, నర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సోమిరెడ్డి 8వ వర్ధంతి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో సీనియర్ ప్రజా వైద్యుడిగా వైద్య సేవలందించిన ఘనత డాక్టర్ సోమిరెడ్డికే దక్కిందని పలువురు నాయకులు అన్నారు. సోమవారం దివంగత డాక్టర్ సోమిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయన శిష్యబృందం, స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 50 సంవత్సరాల పాటు ఎంతో మందికి తక్కువ ఫీజుతో వైద్యసేవలు అందించడంతోపాటు ఎలాంటి సదుపాయాలు లేని రోజుల్లో ఇంటింటికి వెళ్లి వైద్యం అందించిన గొప్ప డాక్టర్ సోమిరెడ్డి అన్నారు. ఆయన ఆస్పత్రిలో పనిచేసిన అనేక మంది సుమారుగా 50 మంది శిష్యులు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులుగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి శిష్యబృందం కస్తాల ఏడుకొండలు, సన్నిధి వెంకటేశ్వర్లు, సుధాకరాచారి, సంజీవరావు, రమేష్, ఉపేందర్, శ్రీనులతోపాటు పట్టణ ప్రముఖులు ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, ముశం సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, దేవరం మల్లీశ్వరి, మామిడి వెంకయ్య, సుందరి పద్మ, గోపనబోయిన వెంకటేశ్వర్లు, ఆకులరాము, చప్పిడి భిక్షం, ములకలపల్లి సీతయ్య, మామిడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





# భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)

తన భర్త ఐదు రోజులుగా కనిపించడం లేదని మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మహిళ సోమవారం ఫిర్యాదు చేసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన నూనె వెంకన్న వారం రోజుల క్రితంమిర్యాలగూడ పట్టణం హనుమాన్‌పేటలోని తన అక్క ఇంటికి వచ్చి తిరిగి 31.10.2024న హనుమాన్‌పేట నుండి తన సొంతగ్రామానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. కానీ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు. అ చూకీ తెలిసిన వారు కింది సిఐ నాగార్జున సెల్: 8712670150, ఎస్ఐ రాంబాబు సెల్: 9966498185 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# తవ్వకాలలో అంజనేయుడు విగ్రహం

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని రౌండ్ వద్ద సౌజన్య లాడ్జింగ్ ఎదురుగా సీతారాంపురానికి వెళ్లే దారిలో ఎస్‌కె హజార్ సైకిల్ పంచర్లు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. రోడ్డు వెంట ఉన్న తన షాపుకు మెట్లు నిర్మించేందుకై మరమ్మతులు చేసేందుకు సోమవారం ఉదయం మురికి కాలువ వెంట ఉన్న బేస్మెంట్ రాళ్లనుతవ్వకాలు చేస్తుండగా అందులో అంజనేయుడి విగ్రహం బయటపడింది.ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని విగ్రహాన్ని కడిగి కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహం దొరికిన ప్రక్కనే సీతారామాంనేయస్వామి అలయంలో విగ్రహాన్ని పెట్టారు.

# ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి చేయూత

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ కీర్తిశేషులు పొడిశెట్టి నాగయ్య దశదినకర్మలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలగడప 1990-91 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్ర బృందం పాల్గొని అయన చిత్రపటానికి పూలవ లు వేసి శ్రద్ధాంజలి ఘటించా రు.అనంతరం నాగయ్య కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మట్టపల్లి సైదుల యాదవ్,మంద సైదులు, అదిమల్ల లక్ష్మణ్, పూసపాటి శ్రీనివాస్, సైదులు, ఎండి షఫీ, వెంకన్న, బుచ్చిరెడ్డి, అనంద్‌బాబు, గుర్వయ్య, శ్రీనివాస్, శేఖర్,వెంకటయ్య, గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

మిర్యాలగూడ, నవంబర్ 4 (ప్రభాతవార్త)

పెండింగ్ బిల్లుల కోసం పోరుబాట పట్టిన మాజీ సర్పంచులు సోమవారం వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామాల్లో గతంలో చేసిన అభివృద్దిపనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని నిరసనకు పిలుపు నివ్వడంతో ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని నిర్భంది.ంచారు. అక్రమంగాఅరెస్ట్‌లను ఖండించిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసిన తమను అరెస్ట్ చేసి నిర్భంధించడమే నా ప్రజాపాలన అని ప్రశ్నించారు.తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ప్రకాష్‌నాయక్, శ్రీనునాయక్, రవీందర్‌నాయక్, బాల శ్రీనివాస్‌నాయు డు,సచిన్‌నాయక్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, భాష, లింగానాయక్, రామ్‌సింగ్‌నాయక్, రవినాయక్‌లున్నారు.



## మెడిసిన్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థికి చేయూతనందించిన మంత్రి,ఎమ్మెల్యే

*నూతనకల్,4నవంబర్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల యల్లయ్య ఉప్పలమ్మల కూతురు అనూష 2024లో మెడిసిన్‌లో సీటు సంపాదించింది.కాగా వారిది రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో అనూష చదువుకై ఆర్థిక సహాయం కోరుతూ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బి,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లను సోమవారం కలిసి అనూష ఆర్థిక పరిస్థితిని వివరించారు.వెంటనే స్పందించిన శాసన సభ్యులు మందుల సామేల్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించగా,మంత్రి వెంకట్‌రెడ్డి లక్ష రూపాయలను ఆర్థిక సహాయం వెంటనే అందించడంతోపాటు ఆమె 5 సంవత్సరాల మెడిసిన్ చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.ఇలా అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేసి మంత్రి ,ఎమ్మెల్యేలు వారి దాతృత్వాన్ని



చాటుకున్నారు.అనూష ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఆమె చదువుకై సహాయం అందించినందుకు మంత్రి ,ఎమ్మెల్యేలకు ఎర్రపహాడ్ కాంగ్రెస్ కమిటీవారు కమిటీ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మాజి సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,నాయకులు పసుల రవి యాదవ్, గుర్రం విజయ్‌కుమార్, లింగాల సత్తయ్య,ఇరుగు శ్రీరాములు, షేక్ పాషా, దంతాల ఇద్దప్ప,మద్దిరాల శంకర్, ధర్మారపు మధుసూదన్, దంతాల ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

### .సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

*త్రిపురారం,4నవంబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఈ నెల 6నుండి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర కుటుంబ కుల గణనను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి,జెడ్పీ సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన సర్వేలో పాల్గొనే పరనయవేక్షకులు, గణకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీలతో పాటు ఆయా పంచాయతీల పరిధిలోని అన్ని ఆవాసాలలో గల ప్రతి ఇంటిని సామాజిక ,ఆర్థిక ,విద్య,రాజకీయ కుల గణ సమగ్ర సర్వేను నిర్ధేశిత మార్గదర్శగాల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే ఫాంలో పొందు పరిచిన అన్ని అంశాలను సేకరించాలని అన్నారు. ఇంటి ఆస్తిపన్నుల డిమాండ్‌రిజిస్టర్ మేరకు గుర్తించిన 14,860 కుటుంబాలను సర్వే చేసేందుకు 114 మంది పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్‌లుగా నియమించామని, వారు 10మంది సూపర్వైజర్‌ల పర్యవేక్షణలో సర్వే చేపట్టాలన్నారు.ఈ నెల 6,7,8 తేదీల్లో తమకు కేటాయించిన కుటుంబాలను గుర్తించడంతోపాటు ఆయా ఇండ్లకు నెంబర్



ఇచ్చి దాని ప్రకారం ప్రతి ఇంటిని విధిగా సర్వే చేయాలన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం 1 వరకు పాఠశాల నిర్వహించి సర్వేలో పాల్గొనాలని అన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం ఉన్నతాధికారుల ఆదేశాలమేకు పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. సర్వేలో పేర్కొన్న అన్ని అంశాలపై ఎన్యూమరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,విధులపట్ల నిర్లక్ష్యం వహించినా, ప్రభుత్వ మార్గదర్శకాలమేరకు సర్వే చేపట్టనివారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి, ఎంఈవో రవినాయక్, ఎంపివో సుధీర్ కుమార్, ఏపివో శ్యామలతోపాటు మండల స్థాయి అధికారు ,పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

*నూతనకల్,4నవంబర్,ప్రభాతవార్త:*

శ్రీ ధర్మశాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీనుండి జనవరి 6 వరకు 60 రోజుల పాఉట అయ్యప్ప,శివ ,ఆంజనేయ స్వామి అన్నిరకాల మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ ధర్మశాస్త్ర నూతనకల్ ఉమ్మడి మండల ట్రస్ట్ అధ్యక్షులు కాముని సత్యనారాయణ గురుస్వామి తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప గురుస్వాములతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 6 నుండి ప్రారంభం అయ్యే అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి



చెందిన నాయకులు దేవిరరెడ్డి నర్సిరెడ్డి రూ.25 వేలు శ్రీ ధర్మశాస్త్ర ట్రస్ట్‌కు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు తీగల శ్రీనివాస్‌రెడ్డి,పగిళ్ల వెంకట్‌రెడ్డి ,బొడ్డుపల్లి అంజయనయ, కళ్లెం కృష్ణారెడ్డి, కళ్లెం మధు,బద్దం ప్రశాంత్‌రెడ్డి,యాస ముత్తారెడ్డి,వెంకన్న, మధు ,స్వాములు ,తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోయ ప్రతి బజారుకు సిసి రోడ్లు, అవసరమున్న చోట సైడ్ డ్రైనేజీలు, నిర్మాణం కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించానని తెలిపారు. గత ప్రభుత్వం స్మశాన వాటికలు నిర్మాణాలు తప్ప అభివృద్ధి లేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని తిరుమలగిరి మండలంలో తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిరదని చెప్పారు. తిరుమలగిరిలో 30 ఏళ్ల నుండి అమలు కాని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లోని అందరూ నాయకులు పార్టీలకతీతంగా ఏకమై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. తాటిపాముల నుండి గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామానికి మధ్య బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. బిసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘం భవనం, ఆధునాతన గదులతో పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ బాబురావు, ఏఈ మహేష్, ఎంపిడిఓ లాజర్, ఎంపిఓ భీమ్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, పేరాల వీరేష్, కందుకూరి లక్ష్మయ్య, నాయిని కృష్ణ, యాదగిరి, నర్సయ్య, సుదర్శన్, ఎర్ర యాదగిరి, కిషన్, సజ్జన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## పెండింగ్ బిల్లుల విషయమై హైద్రాబాద్‌కు తరలిన మాజి సర్పంచులు

### అరెస్టు చేసిన పోలీసులు

*నూతనకల్,4నవంబర్,ప్రభాతవార్త:*



తాజా మాజి సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సిందిపోయి శాంతియుతంగా ఉధ్యమిస్తున్న సర్పంచ్‌ల ఉధ్యమాన్ని అణచివేయడం ,కక్ష సాధింపు చర్యలు చేపట్టడం బాధాకరమని మాజి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లంగారెడ్డి అన్నారు. సోమవారం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల విషయమై హైద్రాబాద్‌కు బయలుదేరి వెళుతున్న మాజి సర్పంచ్‌లను పోలీసులు మార్గమద్యలో అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరు కోసం చేసిన అభివృద్ధి పనుల విషయమమై రావల్సిర బిల్లుల కోసం రిలే నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని ,చలో హైద్రాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేయగానే రాత్రికి రాత్రి పోలీసులద్వారా అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదని అన్నారు. శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్య అని వారు తమ బాధను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచులు కొంపల్లి రామ్‌రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### ..ఎంఈవో శ్రీనివాస్

*తిరుమలగిరి(సాగర్),4నవంబర్,ప్రభాతవార్త:*



ప్రతి విద్యార్థి చిన్నప్పటినుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని శాస్త్రీయ పరిజ్ఞానం వైపు పయనించేందుకు చెకుముకి పరీక్ష వాటి సంబరాలు దోహద పడతాయని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల మానవ వనరుల కేంద్రంలో జిల్లా జెవివి నాయకులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు.పిల్లల్లో శాస్త్రీయ అవగాహన భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఇటువంటి పరీక్షలు దోహదపడతాయని అన్నారు.జెవివి నాయకులు వంగూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో ఈ పరీక్ష ఆయా పాఠశాలల్లో నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ఈ నెల 21,జిల్లా స్థాయి 28న ఉంటుందని తెలిపారు.పరీక్ష పత్రాలు మరిన్ని వివరాలకు 9014966743 లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.శ్రీనివాస్, చెకుముకి నల్లగొండ జిల్లా కన్వీనర్ వంగూరి శ్రీనివాస్, జెవివి మండల బాధ్యులు జానకి రాము,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6లోగా ధరఖాస్తులు చేసుకోండి

*త్రిపురారం,4నవంబర్,ప్రభాతవార్త:*

2025 మార్చిలో జరుగనున్న ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు ఈ నెల 6 వరకు అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు.ఈ మేరకు సోమవారం బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అంతర్జాలం ఆఫ్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నవారి ఫారాలను కార్యాలయంలో అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు గురించి అన్ని ఉన్నత విద్యాలయాల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## రాజాపేట ప్రభుత్వాసుపత్రిలో జరిగిన అన్యాయంపై న్యాయం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**-కక్ష సాధింపుతో వైద్య సేవలు అందించడం లేదని ఆవేదన**

**-వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓకు కలెక్టర్ ఆదేశం**

*రాజాపేట, నవంబర్ 4 (ప్రభాతవార్త):*

తనకు రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని, కక్ష సాధింపుతోనే తమకు వైద్య సేవలు అందించడం లేదని రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ధర్మ శైలజ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో కుటుంబ సభ్యుల ద్వారా నాలుగు పేజీలతో తమకు జరిగిన అన్యాయాన్ని శైలజ వివరించారు. తాను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాబుకు జన్మనివ్వగా ఇరవై ఒక్క రోజుల ముందే తనకు పాప రాజాపేట ఆసుపత్రిలో జన్మించినట్లు రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కంప్యూటర్‌లో తప్పుడుగా నమోదు చేశారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని ప్రాదేయపడుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని శైలజ ఫిర్యాదులో పేర్కొన్నారు. డెలివరీ సొంత గ్రామం రేణిగుంటకు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆసుపత్రికి సంబంధించిన వారెవరు తనకు పుట్టిన బాబును చూసేందుకు, సలహాలు ఇచ్చేందుకు, మందులు అందించేందుకు రాలేదని తెలిపారు. జనన ధృవీకరణ పత్రం లేకపోవడం, తనకు బాబు పుడితే పాప పుట్టినట్లు నమోదు కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన చెందుతున్నానని ఆమె తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు శైలజ కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో కోరారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా వైద్యాధికారిని పిలిచి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనకు న్యాయం జరగకపోతే ఈ నెల 8వ తేదీన యాదగిరిగుట్టకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు

## సమస్యలపై వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 24, మున్సిపాలిటీ 5, జిల్లా పంచాయతీ అధికారి 5, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, సర్వే ల్యాండ్ రికార్డ్ 2, ఎక్సైజ్ శాఖ, సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, మైనింగ్ శాఖ, వైద్య శాఖ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, పోలీస్ శాఖ, ఆర్టీసీకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దు

**-చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ**

*భువనగిరి రూరల్ (ప్రభాతవార్త):*

భువనగిరి మండల పరిధిలోని రెడ్డి నాయక్ తండలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని, రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. వడ్ల కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మౌలిక వసతులు కల్పించాలని కొనుగోలు కేంద్రం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్,



పిట్టల రజిత, తాడూరి నరసింహ, ఏపీఎం, సీసీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మంజు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు తనకుంట్ల కొండలన, కొండమడుగు అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు రఘునాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, సక్రు నాయక్, మాద సత్యనారాయణ, పిట్టల వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## బాల కార్మికులతో పని చేపిస్తే కఠిన చర్యలు తప్పవు

**-బాల కార్మిక నిర్మూలనపై అవగాహన సదస్సు**

**-న్యాయ సహాయంపై టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ఆవిష్కరణ**

*భువనగిరి రూరల్ (ప్రభాతవార్త):*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బాల కార్మిక నిర్మూలన, రక్షణ, పునరావాసం అవగాహన, కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత మాట్లాడుతూ.. దేశం అంతటా బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు, బాల కార్మికులు గుర్తింపు, వారి రక్షణ, పునరావాసంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమాలపై సంబంధిత జిల్లా శాఖలతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసినట్లు బాల కార్మిక నిషేధ చట్టం, శిక్షలు వాటి పర్యవసానంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ లీగల్ లిటరసీ క్లబ్‌ను సందర్శించి చైతన్యవంతంగా క్లబ్ నిర్వహణకు, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. సిడబ్ల్యూసీ అధ్యక్షులు బి.జయశ్రీ మాట్లాడుతూ.. బాలలను పనికి వినియోగించినట్లయితే రేపటి సమాజానికి ద్రోహం చేసినట్లేనని, బడికి వెళ్ళాల్సిన బాలలను వివిధ రకాలుగా వినియోగిస్తూ, బాల్య వివాహాలు చేయటం అనాగరికమని, ఇటువంటివారిని చట్టం ఉపేక్షించదని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు మాట్లాడుతూ.. బాల కార్మిక నిర్మూలనకు సంబంధిత శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి కళాశాలలో విద్యార్థులకు చదువుతోపాటు వారి అభివృద్ధికి తోడ్పడే అన్ని క్రియాశీల కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సాహం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15190 న్యాయ సహాయంపై టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్, పిఎల్ వి లు రాంబాబు, శ్రీశైలం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## కొర్రీలు పెట్టకుండా ధాన్యం తీసుకోవాలి

**-సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం**

*రాజాపేట, నవంబర్ 4 (ప్రభాతవార్త) :*

నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా వెంటనే తీసుకోవాలని, వర్ష సూచన ఉన్న కారణంగా ఐకెపి అధికారులు వెంటనే స్పందించి లారీల ద్వారా ధాన్యాన్ని తరలించాలన సిపిఐ మండల వాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్య వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో ఆరబెట్టి మ్యాచర్ 15 రావాలని నిబంధన పెట్టారని, మండలంలో ఇంచుమించుగా అన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లలో ధాన్యం గలగల ఎండినట్టుగా రైతులు సంఘం ప్రతినిధులు పరిశీలన చేయగా ఐకెపి సెంటర్ అధికారులు మ్యాచర్ ఇంకా సరిగా లేదని కొర్రీలు పెడుతున్నారన్నారు. అకాల వర్షాలతో ఎండబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యే అవకాశాలు ఉన్నాయని సిపిఐ రైతు సంఘం ప్రతినిధి బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే రాజాపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కొల్లూరు రాజయ్య, కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల అరుణ, ఒగ్గు కరుణాకర్, మూల పోశయ్య, పెల్లి కొమురయ్య, రైతులు ఉన్నారు.

## సిపిఐ కొనుగోలు కేంద్రాలోనే పత్తి విక్రయించాలి

*ఆలేరు (ప్రభాతవార్త):*



రైతులు పత్తి పంటను సీపీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మండల శ్రీ మల్లికార్జున కాటన్ మిల్ శారాజీపేటలో, శ్రీనిధి కాటన్ మిల్‌లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిపట్ల మదర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఎగ్గిడి యాదగిరి, సుంచు కిష్టయ్య, ఇల్లందుల మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ బీసు కృష్ణంరాజు, పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, రైతులు కుళ్ళ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

*ఆలేరు (ప్రభాతవార్త):*

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో గల ఆలేరు, యాదగిరి గుట్ట, రాజాపేట, మోటకొండూర్ విద్యుత్ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈలు, అసిస్టెంట్ ఆఫీసర్ పాల్గొని ముఖ్యంగా వినియోగదారుల సమస్యలను కాలిపోయిన కేబుల్, ఓవర్ లోడ్, విద్యుత్ బిల్లులో తప్పులు జరిగిన వాటిని సరి చేయడానికి వినియోగదారుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రాజశేఖర్, ఆలేరు ఏఈ వెంకటేష్, యాదగిరిగుట్ట ఏఈ సురేంద్ర నాయుడు, రాజాపేట ఏఈ చంద్రశేఖర్, మోటకొండూర్ ఏఈ వినోద్ కుమార్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకములు

మేళ్లచెరువు నవంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక తొలి సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివలింగమునకు మహా న్యాస పూర్వక ఏకాదశ రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, కార్తీక దీపప్రార్ధనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జు ల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి కాకునూరు భాస్కర్‌రెడ్డి, బోగాల కొండారెడ్డి, గజ్జల శంకరరెడ్డి, నాగెళ్ల సత్యనారాయణరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, కొప్పురావూరి పూర్ణచంద్రరావు,



కర్నాటి సత్యనారాయణరెడ్డి, సుంకరబోయిన చందరరావు, పందిరి నాగిరెడ్డి, చినపంగు చినబాబు, వెంకటేశ్వర్లు, శంభయ్యతోపాటుతోపాటు ధర్మకర్తలు, ఆలయ కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక సాధికారికత సాధించాలి

## - ఎస్ఐ రవీందర్, మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు మోతీలాల్

నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆర్థిక సాధికారికత సాధించాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు మోతీలాల్ నాయక్‌లు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో మాలోతు రోజా ఆధ్వర్యంలో స్థానిక రామాపురం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఅంబికా టైలరింగ్ అండ్ రెడీమెడ్ గారె మ్రెంట్స్‌ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న ఫ్యాషన్‌కు అనుగుణంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ డిజైన్లు మహిళలకు అందుబాటులోకి తీసుకు రావడంతోపాటు వ్యాపారాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మహిళలు



పురుషులతోపాటు అన్ని రంగాల్లో భాగస్వాములు అవుతున్నందున వ్యాపారరంగంలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జాన్‌పహాడ్‌బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, నగేష్, రమావత్ నర్సింనాయక్, కిషన్, భరత్, నాని, సందీప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక మాస పూజలు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 3గం.ల నుండే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా దేవాలయాన్ని మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో చక్కగా అలంకరించి తెల్లవారుజామున దేవాలయ అర్చకులు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి స్వామివారిని సుందరంగా కనుల విందుగా అలంకరించారు. అలాగే సాయంత్రం దేవాలయంలో లలిత సహస్రనామ స్తోత్ర పారాయణము, పల్లకీసేవ నిర్వహించారు. మహిళ భక్తులు కార్తీకమాసం సందర్భంగా దేవాలయంలో దీపాలు వెలిగించడానికి



పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జు ల కొండారెడ్డి, అర్చకులు రెంటాల రవిశర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మ, కీతా మల్లికార్జున్, చిన్నం సురేష్, శ్రీనివాస రెడ్డి, అరవిందరెడ్డి, క్రాంతిరెడ్డి, మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 9న సిపిఐ శత వసంత ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 9న హుజూర్‌నగర్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే శత వసంతాల ఉత్సవాలనుఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



ఎల్లావుల రాములు, సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో మామిడి వెంకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పీడిత, తాడిత వర్గాల పక్షాన పోరాడుతూ సిపిఐ పార్టీ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో జరిగిన ఏ పోరాటంలోనైనా సిపిఐ పార్టీ లేకుండా ఉద్యమం జరగలేదన్నారు. 9న నిర్వహించే ఆవిర్భావ వేడుకలకు హుజూర్‌నగర్ మండలంలోని కమ్యూనిస్టులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, జక్కుల రమేష్, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, పొనుగు పాటి వాసుదేవరావు, సుందరిపద్మ, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో హరే కృష్ణ సత్సంగం, గోవర్ధన పూజ

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో హరే కృష్ణ సత్సంగం, గోవర్ధన పూజ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలోభాగంగా రాధా కన్నయ్య ప్రభూజి మాట్లాడుతూ వైదిక మతంలో ఉన్న అత్యున్నత విలువలను, స్మగుణంను భక్తులకు తెలియజేశారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో దీపారాధన కార్యక్రమం మహిళ భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబంపాటి కవిత, సాధ్విక్, ఎస్‌విఎం ఆచార్యులు జగ్గయ్యా చార్యులు, గుండా రమేష్, కాంతయ్య, చేపూరి లక్ష్మణ్, రాము, బూరుగ శ్రీను, ఉప్పలంచ సతీష్, గోపి, రఘు, రాములు, వంకాయల పద్మ, తమ్మన సుజాత,వెంకటలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలి

మేళ్లచెరువు నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలో గల గ్రామాల్లో సోమవారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కా ర్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటికి సర్వే గుర్తింపు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డిలు అన్ని గ్రామాల్లో స్టిక్కరు అంటించే కార్య క్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల ంతా సమగ్ర సర్వే కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్వే సూపర్‌వైజర్లు మహ్మద్ మోషన్‌బాబా, కన్నెకంటి శైలజ, దేవిశెట్టి రమణ, చిం తలచెరువు గోపి, పొనగండ్ల నారపురెడ్డి, హబీబున్నీసా, రాంశెట్టి శ్రీనివాస్, చలికంటి నరేష్, సుశీలతోపాటు ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయితీల కార్యదర్శులు, సి బ్బంది పాల్గొన్నా న్నరు



## రామానుజాచార్యుల జ్ఞాపకార్థం నగదు బహుమతి పంపిణీ



నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, విశ్రాంత గణిత అధ్యాపకులు ముదుంబై రామానుజాచార్యులు మొదటి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన సతీమణి మంగతాయారు అందజేసిన నగదు బహుమతిని సోమవారం ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముదుంబై రామానుజాచార్యులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకునిగా బోధన చేశారని గత సంవత్సరం మృతి చెందగా ఆయన భార్య మంగతాయారు ఏడు గ్రూపులలో ఉత్తమ మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికిరూ.3 వేల చొప్పున అందజేయగా నేడు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో కేర్ టేకర్ విధానానికి, మధ్యాహ్న భోజన ప్రారంభానికి రామానుజాచార్యులే నాంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, ప్రణతి, జానకిరామ్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, నరేందర్, నర్సింహచారి, అంజయ్య, గణేష్, ప్రసాద్, అపర్ణ, వీరేష్, సిబ్బంది అన్వేష్, వెంకన్న, ప్రశాంత్, దుర్గయ్య, జాన్‌ఖాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు సోమవారం హైద్రాబాద్‌లోని సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా హుజూర్‌నగర్ మండలంలోని పలువురు సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌ల పాలనాకాలం నుంచి సంవత్సరం గడుస్తున్నా గ్రామ పంచాయితీల్లో చేసిన అభివృద్ధి పనుల నిధులు లక్షల్లో పెండింగ్‌లో ఉంచి నిధులు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. మాజీ సర్పంచ్‌లు అన్నెం శిరీష కొండారెడ్డి, జయమ్మ



## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు హేయనీయం

*తిరుమలగిరి (సాగర్),4నవంబర్,ప్రభాతవార్త:*

అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు హేయనీయమైనవని,వెంటనే ఆయన వ్యాఖ్యలు వెనకకు తీసుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తూన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలో శోచనీయమన్నారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బిసి గర్జన సభలో అధికార పార్టీ నాయకులను విమర్శించిన తీరు సరైందికాదన్నారు. ఆయన గెలుపుకోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు అప్పులపాలయ్యారన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి వదిలేసి వెళితే ఇక్కడి కార్యకర్తలు చమటోడ్చి ఓట్లు వేయించడానికి అహర్నిశలు కష్టపడ్డారన్నారు.ఆరు నెలల్లోనే కష్టపడి పని చేసిన కార్యకర్తలను అభాసుపాలు చేసేవిదంగా విమర్శించడంలో ఆంతర్యం అర్ధం చేసుకోవాలన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు ,జిల్లా అధికార పార్టీ నాయకులను సామాజికవర్గ పరంగా విభజించి ఆయన చేసిన వ్యాఖ్యలు సరైన రీతిలో లేవని అన్నారు.బిసిలు ఐక్యతగా ఉండాలని



సూచించారు.ఆయన వ్యాఖ్యలతో బిసిలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.వ్యాపార కేంద్రంగా ఉన్న మిర్యాలగూడలో బిసి సభ పెట్టడానికి కారణమేమిటో బిసిలు తెలుసుకోవాలని ,ఆరు నెలలల్లో బిసిలకు ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలు ఏమిటో తెలపాలన్నారు.త్రిపురారం మండలంలో బిసి బిడ్డకు ఆపద వస్తే ఎంపి అర కోటి రూపాయలు అందించి ప్రాణాలు కాపాడారన్నారు. అధికార పార్టీ నాయకులపట్ల దుర్భాషలాడిన ఎమ్మెల్సీ వ్యాఖ్యలపట్ల కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పగడాల సైదులు యాదవ్,బద్దెల వెంకన్న యాదవ్, సూరిగె లింగయ్య యాదవ్, అక్రం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే

*నాగారం 04 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో దాదాపు 35 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దందోల్ మహేష్, నరహరి, రమేష్, లలిత, రేకేష్, నరేష్, రాజీవ్, బుచ్చిరాములు, చంద్రమౌళి, వెంకన్న, శేఖర్, రవి, అనంతోజు రవి, పెరమండ్ల చంద్రయ్య, పురుషోత్తం, రత్న, కవిత, వెంకన్న, మహేష్, మంగయ్య, హరి, కొండ శ్రీరాములు, వీరయ్య, రాజేష్, కిష్టయ్య, మల్లయ్య, కిరణ్, రఘు, దసురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల పార్టీ అధ్యక్షులు తొడుసు



లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, రాజగోపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యలమకంటి సోమన్న, వెంకట్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయికుమార్, ఉమేష్, వెంకన్న, పరుశరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు లింగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని టిఎస్ఎంఎస్ అనంతారం పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తూ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరోకింద జీతాలు రావాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవకుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు



దామెర శ్రీనివాస్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోంబాబు, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సోమయ్య, తిరుమలగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సీనియర్ నాయకులు చల్లగుండ సోమయ్య, ఆర్.యాదయ్య, డి.శ్రీనివాసచారి, ఎల్లయ్య, దుర్గాప్రసాద్, రాంపల్లి యాదగిరి, తిరుమలగిరి మండల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని నిర్వహించనున్న ధర్నాకు వెళ్లడానికి సిద్ధమైన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ తాము సర్పంచ్‌లుగా ఉన్నప్పుడు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బిల్లులు రావాల్సినందున రాష్ట్ర కమిటీ ధర్నా కార్యక్రమం చేపడితే దానికి వెళ్లకుండా అర్ధరాత్రి ఇండ్లలోకి పోలీసులు వచ్చి అక్రమంగా అరెస్టు చేశారని



చెప్పారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, మోహన్‌బాబు, శ్రీను, కర్ణాకర్, శోభ, రవి ఉన్నారు. వీరికి మండల శాఖ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, దూపటి రవి మద్దతు తెలిపారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రామన్నపేట టీం వైద్యులచే విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట వైద్యాధికారి ఎం.గిరిజ విద్యార్థులకు పరీక్షలు, కంటి పరీక్షలు, హెల్త్ ఎడ్యుకేషన్, సామాజిక చైతన్యం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల పరీక్షలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సీఎండి అరాఫత్, ఫార్మసిస్టు అన్నపూర్ణ, ఏఎన్ఎం లలిత, పిఎంఒఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్ర అధికారిక పండుగగా సదర్

*తిరుమలగిరి (సాగర్),4నవంబర్,ప్రభాతవార్త:*



సదర్ పండుగ అధికారిక పండుగగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో యాదవసంఘం సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పూలాభిషేకం చేశారు.అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్‌యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ పండుగను రాష్ట్ర అధికారిక పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంవలో మండల పరిధిలోని యాదవులు, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల సైదులు యాదవ్, బద్దెల వెంకన్న యాదవ్, సిరిగే లింగయ్యయాదవ్, కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*నాగారం 04 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బెల్లంకొండ నర సింహ సోమవారం అనారోగ్యంతో మర ణించగా గ్రామ కాంగ్రెస్ నాయ ుకులు మృతుని కుటుంబాన్ని సంద ర్శించి భౌతిక కాయానికి పూలవ ాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, దేవాదాయ శాఖ అధ్యక్షులు లక్ష్మికాంత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు జాన్‌వెస్లీ, రవి, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

*నాగారం 04 ప్రభాతవార్త*



సోమవారం హైదరాబాద్‌లో సర్ప ంచ్‌ల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరి గే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశా ం. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో మాజీయ సర్పంచ్‌లు నరసింహారెడ్డి, సుధాకర్, సాలయ్య, నాగుల్‌మీరా తదితరులు ఉన్నారు.

## ఎస్సారెస్పీ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని ఎమ్మెల్యేకు వినతి

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



ఎస్సా రెస్పీ ప్రధాన కాలువకు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తుంగతుర్తి ప్రాంత వాసుడు భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామెల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ భీంరెడ్డి నరసింహారెడ్డి చిరకాల కోరిక కాలువ ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని పోరాడి సాధించిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం తక్కువ ఉన్నా కొనుగోలు చేయండి - డిఎస్ చౌహాన్

ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

**నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త** సరైన తేమ శాతం (17శాతం కన్నా తక్కువ) ఉండి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపివాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ అధికారులు మరియు సిబ్బందికి సూచించారు. సోమవారం నార్కట్‌పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.తేమశాతాన్ని కొలిచే యంత్రం ద్వారా అక్కడ నిలువగా ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, సన్న రకాలు, దొడ్డ రకాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండలం మొత్తం దొడుడ ధాన్యమే వస్తుందని అధికారులు తెలిపిన వివరాలను విన్న ఆయన గన్నీ బ్యాగులలో తూకం వేసే గంట ముందు కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపివాలని నిర్వాహకులకు ఆదేశించారు.అనంతరం ధాన్యం శుభ్రం చేసే యంత్రాలను పరిశీలించారు.కొఉగోలు చేసిన ధాన్యం వివరాలను అడుగగా ఇప్పటివరకు 15 మంది రైతులనుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.అనంతరం వారి వెంట ఉన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ జి.శ్రీనివాస్ లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి చెల్లింపులు, మిల్లర్ల నుండి , హమాలీలనుండి ఎదురవుతున్న సమస్యలు ,



అన్లోడ్ సమస్యలు, లారీల సమస్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని నిల్వ చేసేందుకు మిల్లర్లు, ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు.గతంలో సిఎంఆర్ సకాలంలో చెల్లించిన మిల్లర్లందరికీ రొటేషన్ పద్ధతిలో ఇవ్వాలని సూచించారు.ధాన్యం సేకరణలో జాప్యం జరుగకుండా అవసరమైతే ధాన్యం శుభ్రపరిచే పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ హరీష్, డిసిఓ పత్యానాయక్, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కోర్సులు అవసరం

\- విసి అల్తాఫ్ హుస్సేన్



**నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త** విద్యాప్రమాణాల పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నైపుణ్యాల పెంపునకు ప్రతి విభాగం నుండి అదనపు కోర్సులను అందించే ప్రణాళికను సిద్ధం చేయాలని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. సోమవారం అన్ని శాఖ అధిపతులు మరియు బిఓఎస్‌లతో నిర్వహించాన సమా వేశానికి ఆయన అధ్యక్షత వహిస్తూ విధిగా హాజరు ప్రమాణాలు పాటిస్తూ, అల్మనాక్ ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. సాయంత్రం 5 నుండి 6 వరకు అదనపు అదనంగా నైపుణ్య శిక్షణలు అందించేందుకు ప్రణాళికలను సిద్ధపరచాలని సూచించారు.విషయ నిపుణులను పిలిపించి తరచూ ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, అధికారులు స్టాఫ్ క్వార్టర్స్ లో నివసించడానికి సంసిద్ధులు కావాలని ఆయన సూచించారు. తెలంగాణ గవర్నర్ , ముఖ్యమంత్రి సూచనలను పాటిస్తూ అత్యున్నత విద్యాలయంగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, ఓఎస్‌డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆకుల రవి, డా॥మిర్యాల రమేష్, డా॥ఉపేందర్ రెడ్డి, డా॥శ్రీదేవి, కే.అరుణ ప్రియ, సుధారాణి, మాధురి, రూప, తిరుమల, దోమల రమేష్, రామచందర్ గౌడ్, హరీష్ కుమార్ తదితర అధ్యాపకులు విభాగాధిపతులు పాల్గొన్నారు.

# కృషితో నాస్తి దుర్భిక్షం

ఒకే సారి నాలుగు కొలువులకు అర్హత

**నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త** కష్టపడి ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు నాగర్ కర్నూల్ జిల్లా తెలకలపల్లి మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వేముల శేఖర్.మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖలో రెండో బ్యాచ్‌లో ఎమ్మే తెలుగు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్నారు శేఖర్.తన ప్రయత్నం లో భాగంగా జెఆర్ఎఫ్, నెట్స్, సెట్లతో పాటు ఇటీవలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీ తెలుగు పండిత్,ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్‌గా , గురుకుల టిజిటి, పిజిటి ఉద్యోగాలను సాధించారు. వ్యవసాయ ఆధారిత కుటుంబ నేపధ్యం నుండి వచ్చి కష్టపడి చదివి నాలుగు ఉద్యోఆలు సాధించి తమ తల్లిదండ్రులకు, విశ్వవిద్యా లయానికి గర్వకారణంగా నిలిచిన వేముల శేఖర్‌ను సోమవారం కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రియ మరియు ఆధ్యాపక బృందం శాలువాలతో ఘనంగా



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్‌ఏలో తెలుగు అధ్యాపకుల ప్రోత్సాహంతో నిత్యం వారి సలహాలు సూచనలు తీసుకుంటూ దానికి అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చదివి తాను ఇవన్నీ సాధించినట్లు తెలిపారు.తమ అధ్యాపక బృందంకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల డీన్ ప్రొఫెసర్ అంజిరెడ్డి, తెలుగు అధ్యాపకులు డా॥ఆనంద్ , డా॥సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి, జి.నరసింహ ఇతర డిపార్ట్మెంట్ల అధ్యాపకులు పాల్గొని అభినందించారు.

## నాగులకుంట సుందరీకణ పనుల పరిశీలన

*చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల నాగులకుంట సుందరీకరణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సందర్శించి పరిశీలించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చేపడుతున్న పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బొబ్బిళ్ల మురళి, ఎండి.కలీల్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కులగణన విధానంపై శిక్షణ

*నార్కట్‌పల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పాల్గొననున్న సూపరవైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు సోమవారం మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ మాసకటర్ ట్రెయినర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించే విధానంపై శిక్షణను ఇచ్చారు.ప్రాధమిక పాఠశాలల ఉపాధ్యాయులు మరియు పంచాయితీ కార్యదర్శులను సర్వే కొరకు నియమించారు. కార్యక్రమంలో తహశిల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు, ఎంపిడిఓ కె.ఉమేశ్, ఎంఈఓ కె.నరసింహ, ఎంపిఓ సుధాకర్, నాయబ్ తహశిల్దార్ రామకృష్ణ , ఆర్ఐ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసరా పథకం వెంటనే అమలు చేయాలి: పేర్ల నాగయ్య

*మద్దిరాల, నవంబర్ 4 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎని న్నికలకు ముందు ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, వాటిలో వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.1000 పెన్షన్ పథకాన్ని ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తామని హామీ ఇచ్చిందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలో మండల తహసీల్దార్‌కు ఈవిషయంపై వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సుమారు 10నెలలు అవుతున్న ఈ పథకంపై ఎలాంటి నిర్ణయ ం తీసుకోలేదు. ఈ పథకం అమలు అయితే తమకు కొంత చేదోడు వాదోడుగా ఉంటుందని వ్యవసాయ కార్మికులు దీనికోసం ఎదురుచేస్తున్నారని అన్నారు. మంత్రులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసినారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడిగితే ఏవేవో కుంటి సాకులు చెబుతూ హామీలు అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కూడా ప్రజలకు ఇలాగే అనేక రకాల వాగ్దానాలను చేసి అమలు చేయనున్నందున ప్రజలు విసిగి వేసారి వాళ్లను పరిపాలనకు దూరంగా ఉంచారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. పెన్షన్ దారులందరికి పెన్షన్ పెంచుతామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూరారపు మల్లేష్ గంటా జలంధర్, పాల్వాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో అదికారుల పర్యవేక్షణ

**రామన్నపేట, నవంబరు4 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి ప్రక్షాళన కార్యక్రమంలో బాగంగా సోమవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో చేపట్టబోయే ప్రక్షాళన గురించి అధికారులు అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి బువనగిరి జిల్లా డిసిపి రాజేష్ చంద్ర ,రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు ,ఎస్సై మల్లయ్య వారితో పాటుగా మాజీ ఉప సర్పంచ్ సురేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం,గోపాల్ రెడ్డి, బోదాసు పైడిరాజు,నల్ల చంద్రయ్య ,మేకల నరేష్,సబ్బు మచ్చేందర్‌లు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండల సిపిఎం కార్యదర్శిగా గాడి శ్రీనివాస్



**బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త** సిపిఎం బీబీనగర్ మండల కార్యదర్శిగా గాడి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సిపిఎం మండల 8వ మహాసభల్లో నూతన కమిటీని రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా మండలంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలను మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిందని, ప్రజా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. బస్వాపురం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి వడపర్తి కత్వ ద్వారా బీబీనగర్ చెరువులోకి గోదావరి జలాలను తీసుకువచ్చి మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలను అందించాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.ఆరు లక్షలతో పాటు ఇంటి స్థలం లేని పేదలకు 150 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలన్నారు. లింకు రోడ్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్సు సర్వీసును నడిపించాలన్నారు. అనంతరం 12 మందితో మండల కమిటీని ప్రకటించారు. మండల కార్యదర్శివర్గ సభ్యులుగా గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్‌రెడ్డి, సయ్యద్ ఉమర్, పొట్ట యాదమ్మ, వోవల్దాస్ సతీస్, సభ్యులుగా ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బాలబోయిన జంగయ్య, బండారు శ్రావణ్, మాదారం శివకుమార్, మేకల బాబు, మంద కిరణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.

# ధాన్యం కొనుగోలు కి 20 వేల కోట్లు కేటాయింపు

## రాష్ట్రంలో 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి

ప్రభాతవార్త, సూర్యాపేట :



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిశ్చయంగా ఉందని, రికార్డు స్థాయిలో ఈసారి ధాన్యం దిగుబడి అయినదని, రైతుల నుండి ప్రతి గింజ సేకరిస్తామని దీనికోసం 20,000 కోట్లను ప్రభుత్వం సిద్ధం చేసిందని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం డిఎస్పి కార్యాలయ ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్ని కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో 2.20 కోట్ల అబ్దిదారులకి ఉచిత బియ్యం ఇవ్వడానికి బియ్యం నాణ్యత పెంచామని అందరికీ సంక్రాంతి తర్వాత సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని దీనికోసం సన్న బియ్యాన్ని సేకరిస్తున్నామని సన్న బియ్యం సేద్యం చేసేలా రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిఎపారు. ఉమ్మడి జిల్లాలలో ధాన్యం సేకరణకు సీనియర్ ఐఎఎస్ అధికారులను ఏర్పాటు చేశామని ఈ స్థాయిలో ధాన్యం సేకరణ ఎప్పుడు జరగలేదని మిల్లర్లకు కూడా ఇబ్బంది లేకుండా ధరలు పెంచుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కలెక్టర్లకు పంపి దాని ప్రకారం కొనుగోలు చేయిస్తున్నామని రైతులకు ప్రభుత్వం తరుపున మాట ఇస్తున్నామని ప్రతి గింజ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిశ్చయంగా ఉందని రికార్డు స్థాయిలో ఈ సారి ధాన్యం దిగుబడి అయినదని అన్నారు. రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ధాన్యం సేకరిస్తామని దీనికోసం 20,000 కోట్లను ప్రభుత్వం సిద్ధం చేసిందని మంత్రిగారు అన్నారు. ఏ ఒక్కరైతు ఇబ్బంది పడకుండా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్ని కేంద్రాల వద్దమౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల 20 లక్షల మందికి ఉచిత బియ్యం ఇవ్వడానికి క్వాలిటీ పెంచామని అందరికీ సంక్రాంతి తర్వాత సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని దీనికోసం సన్న బియ్యాన్ని సేకరిస్తున్నామని సన్నబియ్యం సేద్యంచేసేలా రైతులకు 500 బోనస్ ప్రకటించామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలలో ధాన్యం సేకరణకు సీనియర్ ఐఎఎస్ అధికారులను ఏర్పాటు చేశామని ఈ స్థాయిలో ధాన్యం సేకరణ ఎప్పుడు జరగలేదని మిల్లర్లకు కూడా ఇబ్బంది లేకుండా ధరలు పెంచుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కలెక్టర్లకు పంపి దాని ప్రకారం కొనుగోలు చేయిస్తున్నామని రైతులకు ప్రభుత్వం తరుపున మాట ఇస్తున్నామని రైతులకు ప్రభుత్వం తరుపున మాట ఇస్తున్నామని ప్రతి గింజ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఛైర్మన్ వేనారెడ్డి, సూర్యాపేట డివిజన్ సిఐలు, యస్.ఐ.లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలి

## 58 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు

ప్రభాతవార్త, సూర్యాపేట :



ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, తదుపరి వచ్చే వారం నిర్వహించు ప్రజావాణిలో అట్టి దరఖాస్తుల స్థితిగతులను వివరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యంని తరలించాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 16 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 4, డిఆర్‌డిఓ 6, డిపిఓ 1, డిఏఓ 7, ఇతర శాఖలకు సంబంధించి 24, మొత్తం 58 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకు పంపిచటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అప్పారావు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మజ, డిపిఓ నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరు ఓటేస్తే గెలవరు..అందరూ ఓటేస్తేను గెలుసారు

## -పార్టీని విమర్శించడం హేయమైన చర్య

## -ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 4 ప్రభాతవార్త

ఏ ఒక్కరు ఓట్లు వేస్తేనే ఎవరు గెలవరని..అందరూ కలిసి ఓట్లు వేస్తేనే గెలుస్తారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులుకుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి పాలకవర్గంప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూతీన్మార్ మల్లన్న కాంగ్రెస్‌పార్టీ నాయకుడని, కాంగ్రెస్ పార్టీ బి-ఫామ్‌పై గెలిచిన విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.ఒక రాజకీయ పార్టీలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయ్యాలి తప్ప కించపరిచే విధంగా మాట్లాడకూడదన్నారు. కాంగ్రెస్ పార్టీలోఉంటూ కాంగ్రెస్ నాయకులపై వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వలన కిందిస్థాయి కార్యకర్తలకుఅసహనంతో పాటు అయోమయానికి గురవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్న విషయంఅధిష్టానం, పిసిసి అధ్యక్షులు అలోచన చేస్తారన్నారు. అంతకు



ముందు దేవాలయ పాలకవర్గ సమావేశంలో బంగారు మైసమ్మ దేవాలయాన్నిరానున్న రెండు ఏళ్లలో ప్రభుత్వం ఎండోమెంట్ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయానికి చుట్టు ప్రక్కల ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని పెద్ద దేవాలయాలకు దీటుగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకునేను ఎమ్మెల్యే సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలయ కమిటి చైర్మన్‌గా దస్రునాయక్‌తో పాటు 13మంది కమిటి సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు.

# అలసత్వం వహిస్తే కఠిన చర్యలు...

## అధికారులను హెచ్చరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ ప్రభాతవార్త

శాంతినగర్ పద్మావతి ఎత్తిపోతల పథకం పై అసంతృప్తి అధికారులపై మండిపాటు..శ్రీరాంసాగర్ నీళ్ల మోతే, మునగాల, నడిగూడెం కు రావాలని రైతుల విన్నపం హుజూర్ నగర్ కోదాడ అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..కోదాడ. హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. సోమవారం హుజూర్ నగర్ కోదాడ అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాల,జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. శాంతినగర్ పద్మావతి ఎత్తిపోతల పథకం పై రైతులు అసంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం అధికారులపై మండిపడ్డారు. ఖి9 లిఫ్ట్ ఒక నీళ్ల పంపు ట్రైట్ అవుతుందని తెలిపిన రైతు తెలుపగా, అధికారులతో చర్చించి త్వరగా పైపు పనులు పూర్తి కావాలని ఆదేశించారు.శ్రీరాంసాగర్ నీళ్ల మోతే, మునగాల, నడిగూడెం కు రావాలని రైతులు విన్నవించుకోవడంతో, నీళ్ల వచ్చే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా లిఫ్ట్ ఇరిగేషన్ లో కాంట్రాక్టర్ బేసిక్ లో పనిచేసిన వారిని తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లెఫ్ట్ కెనాల్, ఇరిగేషన్ అధికారులను త్వతరితగా పనులు పూర్తి కావాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను నాణ్యతమైన విత్తనాలు ఇవ్వాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులను రోడ్లు అన్ని లోటుపాట్లు లేకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. సమీక్ష సమావేశంలో ఏ పదవిలో ఉన్న ప్రజల కొరకే నిరంతరం కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎర్నేని బాబు, అధికారులు నాయకులు ు పాల్గొన్నారు.




# కార్తీక మాసోత్సవములకు సకల ఏర్పాట్లు సిద్ధం

మేళ్లచెరువు నవంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో ఆలయ చైర మ్రన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ పవి త్ర కార్తీక మాసంలో 30రోజుల పాటు ప్రతినిత్య ం రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హోమములు, దీపోత్స వములు, గోమాత పూజలు, పంచామృత అభిషేకములు అనేక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు భారీ ఏర్పాట్లను సిద్ధం చేశామని అన్నారు. దక్షిణ కాశీగా శిరస్సు న గంగతో విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులందరికీ భక్తి శ్రద్ధలతో సేవలందించాలని, ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు, ఆలయఅభివృద్ధి కమిటీల సభ్యులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక భక్తులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# సాగర్ ప్రధాన జల విద్యుత్ ఎస్పీఎఫ్ ఎస్ఐ నాగేశ్వరావు బదిలీ

### ఎస్ఐ నాగేశ్వరరావు సేవలు అభినందనీయం : డిఎస్పీ

*నాగార్జునసాగర్ 04 ప్రభాతవార్త*

వృత్తి పట్ల బాధ్యత అంకితభావంతో ఉన్నతాధికారుల పట్ల విధేయతగా కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.ఎస్.రెడ్డి అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఎస్పిఎఫ్ ఎస్ఐ నాగేశ్వరరావు బదిలీ అయిన సందర్భంగా పైలాన్ ఎస్పీఎఫ్ డిఎస్పీ కార్యాలయంలో ఎస్ఐ నాగేశ్వరరావుకు డిఎస్పీ ఎంఎస్.రెడ్డి శాలువాతో సన్మానించారు. జల విద్యుత్ ఆర్ఐ ప్రతాప్‌నాయుడు, ఎస్ఐని సన్మానించారు. నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్ఐ రఘుబాబు, ఏఎస్ఐలు పుల్లయ్య, మహమ్మద్, జెన్‌కో ఏఎస్ఐలు శ్రీను, అంబు, డిడి రెడ్డి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు. నాగార్జునసాగర్ జల విద్యుత్ కేంద్రంలో ఎస్ఐ నాగేశ్వరరావు హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఎంఎస్.రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సహజమని ఉద్యోగి విధులు నిర్వహించిన చోట ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇంతకాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి



మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం మన నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్‌కు గర్వకారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ఎస్పీఎఫ్‌కు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ సందర్భంగా జెన్‌కో సిఐ ప్రతాప్‌నాయుడు మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఎస్ఐ నాగేశ్వరరావు అంకితభావంతో విశేష సేవలందించారు. విధులు నిర్వహించిన చోట ప్రజల మన్ననలు పొందాలన్నారు. బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

*రాజాపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :*



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరేరామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశిపల్లి శ్రీదర్‌శర్మ పర్యవేక్షణలో హరేరామ నామ సంకీర్తన జరిగింది. ప్రసాద దాతలు నమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వరరెడ్డి కూతురు సుప్రజారెడ్డి జన్మదినం పురస్కరించుకొని మేక వెంకటేశ్వరెడ్డి, తల్లి మేక రాజమ్మ, భార్య సాయి కృపారెడ్డి, పెద్ద కొడుకు భరత్‌సింహారెడ్డి, రెండవ కొడుకు జయసింహారెడ్డి, మూడవ కుమారుడు సాయి షణ్ముఖ,ఉపేందర్ సింగ్, ధర్మేందర్ సింగ్, లావణ్య, ఆకాంక్ష, హర్షద్ సింగ్, సోనియా, రచిత్ సింగ్,జితేందర్ సింగ్, శివాన్ష్ సింగ్, మౌనిక, విహనా ఠాగూర్, రాజాపేటకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి దంపతులు, కుమారులు, చల్లూరు గ్రామానికి చెందిన శేఖర్ భవాని దంపతులు, చంద్రయ్య యాకమ్మ కుటుంబ సభ్యులు,దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్ట్ ఎంఈవో బల్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనను వ్యతిరేకించే పార్టీలకు రాజకీయ సమాధి తప్పదు

### -బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్

*రాజాపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కుల గణనలో అన్ని రాజకీయ పార్టీలు తమ మద్ధతు ప్రకటించి కుల గణననలో భాగస్వామ్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. కుల గణనను వ్యతిరేకించే పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి ఆయా పార్టీలను రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణనను చేపడుతున్న చారిత్రాత్మక నేపథ్యంలో అన్ని రాజాకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలన్నారు. కుల గణనలో భాగస్వామ్యం కావాలని బీసీలను చైతన్య పరుస్తూ 136 బీసీ కుల సంఘాలు, మేదావులు, విద్యార్థి, యువజనులు, ఉద్యోగులు, మహిళలు భాగాస్వామ్యం అయ్యేలా 16 రోజుల పాటు ఆలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు కుల గణనలో



లక్షలాది మందిని భాగాస్వామ్యం అయ్యేలా అవగాహన కల్పిస్తామన్నారు. కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొంంచిన ప్రశ్నావళిలో తలెత్తిన సమస్యలను నివృత్తి చేయడానికి రాష్ట్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీని నియమించి ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కుల గణనన ప్రక్రియ పూర్తయ్యే వరకు బీసీ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కుల సంఘాల నేతలు వస్పరి సుధాకర్, బైరు పాండు, మాపు భాస్కర్, వస్పరి రవి, బాబు, సురేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారం టిఎఫ్‌టి నుండి సొసైటీ ఏర్పాటు కోసం గౌడ సంఘం వినతి

### -ఆమోదించి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

*రాజాపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:*



రాజాపేట మండలం కుర్రారం గ్రామ గీత కార్మిక సంఘం టిఎఫ్‌టి సభ్యుల నుండి సొసైటీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ శగ్గం సైదులతో అక్కడే చర్చించి సొసైటీ ఏర్పాటు చేయాలని మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. 30 సంవత్సరాల కాలం నుండి తాము ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు పొందడం లేదని, 30 మంది సభ్యులు ఉన్నట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో వారు కల్లు గీసేందుకు చెట్లు ఎక్కలేకపోతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. సొసైటీ ఏర్పాటుకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో కలెక్టర్‌ను కుర్రారం గ్రామ గీత కార్మిక సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులుకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లూరులో గోమాతకు పూజలు

*రాజాపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :*



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ శివశంకర పార్వతి దేవాలయం ఆవరణలో సోమవారం గోమాత పూజను గ్రామ ప్రజలు సంప్రదాయంగా భక్తితో చేశారు. సకల దేవాతామూర్తులు నిక్షిప్తమైన గోమాతను పూజిస్తే సకల సంపదలు, ఆయురారోగ్యాలతో ఉంటారని పురాణాలు చెబుతున్నాయని, ఈ మాసంలో గోపూజ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ దంపతులు బింగి శ్రీనివాస్, అలివేణి, బిల్ల లాలయ్య పద్మ, పోతారాజు, శేఖర్, గణపురం భావనందం, నితిన్, లక్ష్మిపతి, పి. రామనాథం, ఆలయ పూజారి శంకు, భద్రప్ప, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా సకాలంలో జరగాలి

### -ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన ప్రత్యేక అధికారి



*రాజాపేట నవంబర్ 4 ప్రభాతవార్త :*

రాజపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు రాజాపేట మండలం ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ మార్గదర్శకాలు జారీ చేశారు. అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు సర్వే చేసే విధానాన్ని వివరించారు. అనంతరం రాజపేట మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి ఎం పి ఓ కిషన్ ఎంఈఓ చందా రమేష్ ఏవో పద్మజా తదితరులున్నారు

# కుర్రారంలో యాదమ్మ కుటుంబానికి పాండవుల బసవరాజ్ గౌడ్ సాయం

రాజాపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్డె యాదమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండవుల బసవరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండవుల బసవరాజ్ గౌడ్‌ను అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలు అభినందించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2011-2013 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము స్థానిక రమాదేవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సైదులు, అధ్యాపకులు శివ శంకర్ గౌడ్, గోవర్ధన్, వెంకటేశం, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, సాయి వర్ధన్, విద్యార్థులు మొగులోజు శివ చారి, జైజైల ప్రసాద్ గౌడ్, దొడ్డమొని దినేష్ యాదవ్, చిందం సైదులు, చింతల మహేష్, భీమగోనీ శ్రీకాంత్ గౌడ్, కొత్తగోళ్ల చంద్రశేఖర్, సీత శ్రీహరి, చిట్టిమల శివకుమార్, మంత్రి చంద్రశేఖర్, నర్మదా, సంతోష, గీత, మౌనిక, మహేశ్వరి, వనజ, డి.సంతోష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

